# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 20, డిసెంబర్ 2025 | 16 పేజీలు




# కడియం తీర్పు ఎటు?

నియోజకవర్గం అభివృద్ధా..,?

ఓటమి భయమా..?

ఆయన మాట పై పలు విమర్శలు....

2 లో..

ఇప్పుడు ఇలా...పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఆరుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్టేషన్ ఘన్‌పుర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. ‘ గతంలో కేసీఆర్ 36 మందిని పార్టీలో చేర్చుకున్నారు. ఒక్కరి మీదైనా అనర్హత వేటు వేశారా? పార్టీ మారి పదవి అనుభవించట్లేను. నేను ఏ పార్టీలో ఉన్నాననే విషయం స్పీకర్ తేలుస్తారు. స్పీకర్‌కు కోర్టు సూచన చేసింది.. ఆదేశాలు ఇవ్వలేదు’ అని తెలిపారు.కడియం శ్రీహరి పార్టీ మారారనే ఆరోపణలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని, అందుకే స్పీకర్ నోటీసులు జారీ చేశారని తెలుస్తోంది. అయితే, కడియం శ్రీహరి తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, కనీసం సభ్యత్వం కూడా తీసుకోలేదని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నానని వివరించారు.ఈ విషయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ జరుపుతున్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌తో సహా 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై స్పీకర్ నిర్ణయం తీసుకోనున్నారు కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపు ఆరోపణలను ఖండించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పీకర్‌కు

హన్మకొండ బ్యూరో.డిసెంబర్ 19.(ప్రభాత వార్త) : వరంగల్ జిల్లాలో అయన మాటకు ఒక స్పష్టత. ఏది పడితే అది మాట్లాడే నైజం కాదు. ఒకరిపై విమర్శలు చేయాలె అంటే మాట తుల్ల కుండా సూటిగా సమాధానం చెప్పే వ్యక్తి.ఆయన ఎవరి జోలికి పోడు పొతే ఎదుటి వారికి సరిఅయిన సమాధానం చెప్పంది ఉండడు.జిల్లాలో ఒక రోల్ మోడల్ పొలిటిషిన్ గా పేరున్న నాయకుడు.ఇప్పుడేంది ఇలా అని అందరూముక్కు మీద వేలు వేసుకున్నారు.నిజయోజక అభివృద్ధి కోసమా, మళ్ళీ పోటీ చేస్తే పోటీ ఎదుర్కొలేనా అనే భయమా.?ఒక వైపు ఎకంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోనే మీటింగ్ పెట్టి నేను పార్టీ మారలేదు అనడం హాస్యాస్పదం. ఇప్పటికి బీ ఆర్ ఎస్ కు నెల నెల పార్టీ చందా పంపిస్తున్న అని చెప్పడం ఎవరిని ఎర్రి బాబు లను చేస్తున్నాడో అర్థం కాక స్టేషన్ ఘనపురం నియోజకవర్గం ప్రజలు దిక్కులు చూస్తున్నారు.



జాతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలిని మంత్రి సీతక్క ఆదేశాలు

గద్దెల పునరుద్ధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలిని అధికారులకు హితవు

చిలుకల గుట్ట జంక్షన్లో అభివృద్ధి పనులు పరిశీలన

# మహా జాతరకు.. 40 రోజులే..



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

తెలంగాణ మహాకుంభమేళ మేడారం మహా జాతర ప్రారంభానికి ఇంకా 40 రోజులే మిగిలి ఉంది.దేశం నలుమూలలు గర్వించదగ్గ రీతిలో ఈ ఆదివాసి గిరిజన జాతర అభివృద్ధి పనులను, గద్దెల పునరుద్ధరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కోట్ల రూపాయల నిధులు వెచ్చి మేడారం ప్రాంత రూపురేఖలే మారుస్తుంది. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా, ఆదివాసి పూజారుల సలహాలు సూచనలతో మేడారం ఖ్యాతిని మరింత పెంచేలా శాశ్వత ప్రతిపాదికన అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. మహా జాతర ఇంకా 40 రోజులు మిగిలి ఉన్నందున అనేక

2 లో..

బయ్యారం, ప్రభాతవార్త

బయ్యారం మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న జెండాల దహన ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసే పరిస్థితిని సృష్టించింది. బస్టాండ్ సెంటర్ సమీపంలోని సమ్మక్క-సారక్క వైన్ షాప్ ఎదుట జైశ్రీరామ్ అనే నామంతో ఉన్న జెండాల కట్టలు అగ్నికి ఆహుతైనట్లు స్థానికులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ చర్యకు పాల్పడినట్లు సమాచారం.



12లో...

# బయ్యారంలో జెండాల దహనం వెనుక.. కుట్రనా?

## బస్టాండ్ సెంటర్ వద్ద అర్ధరాత్రి ఘటన

**శాంతిభద్రతలపై అనుమానాలు**

ఈ ఘటన యాదృచ్ఛికంగా జరిగిందా? లేక మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతో ఎవరైనా కావాలనే చేసిన చర్యనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఘటన జరిగిన సమయంలో కొందరు స్థానికులు అక్కడికి చేరుకుని మరికొన్ని జెండాలను దగ్ధం కాకుండా తొలగించినట్లు

# సీతారామ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి

షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి

నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి

మంచుకొండ కింద 29 చెరువులు సాగునీరు

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల




**ఖమ్మం డిసెంబర్ 19, ప్రభాతవార్త:** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షి ంచారు. అనంతరం సమావేశం లో ఆయన మాట్లాడారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హోటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి. భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాథపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ దృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవ ధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశా రు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగే శ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడియం తీర్పు ఎటు...?

(మొదటి పేజీ తరువాయి..)

లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. తనపై కావాలనే బురద చల్లుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి వివరణను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరిశీలిస్తున్నారు. కడియం శ్రీహరి తన వివరణలో, తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేసుకోలేదని, ఇప్పటికీ నెలవారీ రూ.5,000 లెజిస్లేటివ్ పార్టీ ఖర్చుల కంట్రిబ్యూషన్‌ను స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో, కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ తీర్పు కోసం ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. ఇదిలా ఉండగా, కడియం శ్రీహరి తీరుపై బీఆర్ఎస్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడియం చరిత్రహీనుడిలా వివరణ ఇచ్చారని, పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు మరోవైపు, కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై స్పీకర్ తీర్పు కోసం ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీలు నియోజకవర్గం ప్రజలు ఎదురుచూస్తున్నాయి.

## మహా జాతరకు 40 రోజులే...

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమైన పనులు కొంత నత్త నడక నడుస్తున్నాయి. ఈ క్రమంలో మంత్రి సీతక్క మేడారంలో ఆకస్మికంగా పర్యటించారు.

**జాతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : మంత్రి సీతక్క**

మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గద్దెల పునరుద్ధన లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనదేవతలను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి లతో కలిసి దర్శించుకున్నారు. దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గద్దెల పునరుద్ధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, ఆలయ ఫ్లోరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, రాతి స్తంభాలను , ఐటీడీఏ జంపన్న వాగు రహదారి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేస్తూ, మంచిగా వాటర్ క్యూరింగ్ చేయాలని సూచించారు. చిలకలగుట్ట జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనులను పరిశీలిస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు , ఇతర అధికారులు పాల్గొన్నారు

## అన్నదాత ఆగమాగం.. కుదేలైన రైతు

పూర్తిగా తగ్గిన దిగుబడి

పెట్టుబడులు కూడా రాని వైనం

బోనస్ పైసలపైనే ఆశ

**అశ్వాపురం, ప్రభాతవార్త**

మునుపెన్నడూ లేని విధంగా ఈసారి ఖరీఫ్ సీజన్ లో వరి సాగు చేసిన రైతులు పూర్తిగా తగ్గిన దిగుబడులతో పెట్టుబడులు కూడా రాక కుదేలైనారు. కోటి ఆశలతో ఖరీఫ్ లో వరి సాగు చేసి హార్వెస్టర్లతో పంట నూర్పిడి చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాటాలు వేయగా వచ్చిన దిగుబడిన చూసి లబోదిబోమంటున్నారు. ఈసారి ఖరీఫ్ లో ఎక్కువగా సన్న రకం ధాన్యాన్ని రైతులు సాగు చేశారు. ఆరుగాలం కష్టపడి ఇష్టంతో వ్యవసాయం చేసి నేడు కష్టాల పాలవుతున్నారు.

దొడ్డు రకం దాన్యం ఎకరానికి గరిష్టంగా20 క్వింటాలు దాటలేదు అలాగే సన్న రకాలు సాగు చేస్తున్నటువంటి రైతులకు ఎకరానికి గరిష్టంగా 17 క్వింటాలు మించి దిగుబడి రాలేదు. పెరిగిన ధరల దృష్ట్యా పెట్టుబడులు కూడా రాక చేతిలో చిల్లిగవ్వ మిగలకుండా నేడు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో దొడ్డు రకం ధాన్యం ఎకరానికి 28 క్వింటాల వరకు సన్న రకాలు 25 క్వింటాల వరకు దిగుబడి వచ్చేది. పెరిగిన పెట్టుబడులు తగ్గిన దిగుబడితో నేడు రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. అశ్వాపురం మండలంలో మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం, నెల్లిపాక బంజర, ఆనందపురం చింతిర్యాల, అమ్మగారిపల్లి కుమ్మరిగూడెం, జగ్గారం తదితర గ్రామాల్లో ప్రధానంగా సాగు చేసే ప్రధాన పంట వరి. ఈ వరి పంట సాగు చేసిన రైతులు ఈ సంవత్సరం ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడడంతో పంటకు పెట్టిన పెట్టుబడులు రాక, బ్యాంకుల వద్ద తెచ్చిన రుణాలు కట్టలేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించటంతో ఎక్కువ శాతం రైతులు సన్న రకాలు సాగు చేస్తే తక్కువ దిగుబడి వస్తున్నా బోనస్ వస్తుందన్న ఆశతో మండలంలో అధిక విస్తీర్ణంలో సన్న రకాల వడ్లను సాగు చేశారు. ఈ సన్నరకాల్లో ఈ సంవత్సరం ఏర్పడ్డ ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఒకటి రెండు రకాల వంగడాలు మాత్రమే ఈ మాత్రం దిగుబడిని ఇచ్చాయి.

## పెయింటర్ల మండల నూతన కమిటీ ఎన్నిక


బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండల పెయింటర్ సంఘం నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవరకొండ మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ ఇప్పటివరకు వలస కార్మికులపై అధికంగా ఆధారపడుతున్న పెయింటర్‌వృత్తిలో మార్పు తీసుకొచ్చి, స్థానికంగా ఉన్న కార్మికులకు ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించేదిశగా సంఘం కృషిచేస్తుందని స్పష్టం చేశారు. స్థానిక యువతకు పెయింటింగ్ రంగంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిరమైన ఉపాధి కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని మల్లేశం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పనుల్లో స్థానిక కార్మికులకు ప్రాధాన్యత దక్కేలా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు. పెయింటర్ కార్మికులు ఎదుర్కొంటున్న వేతనాలు, పనివేళలు, భద్రతవంటి సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అలాగే సంఘాన్ని మరింత బలోపేతంచేసి, సభ్యుల సంక్షేమంకోసం వివిధ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా బెజగం మహేష్, ప్రధాన కార్యదర్శి మానపల్లి భాస్కర్, జేరిపోతుల మధు, కొలుగూరి పరశురాములు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ స్వప్నశ్రీనివాస్‌ను అభినందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలం నారాయణపూర్ గ్రామసర్పంచ్ స్వప్న శ్రీనివాస్‌ను యాదగిరిగుట్ట లోని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను



మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిందిగా సర్పంచ్ స్వప్న శ్రీనివాస్ కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మహబూబ్, టీపీసీసీ జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్, పిఏసిఎస్ డైరెక్టర్ ఇంద్రరాములు, వార్డు సభ్యులు ఇండ్లమల్లేశం, జంగిటి సుధాకర్, జంగిటి సురేష్, మాజీ వార్డు సభ్యులు పరిదే శ్రీకాంత్, జంగ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గు సిద్ధులు, పరిదే మహేశ్, ధర్మేందర్, అనిల్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణకు సన్మానం

బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపసర్పంచి లక్ష్మీనారాయణకు మండల ఆర్యవైశులు సన్మానించారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో ఆర్యవైశ్య భవనం వద్ద దొంతుల లక్ష్మయ్య, దొంతుల శకుంతల, దొంతుల శ్రీనివాస్, కొడుకులు కోడలు కూతుర్లు మనుమడ్లు కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ఆర్యవైశ్యులు ఇక్కడ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందమైన విషయమని, పూర్వీకుల పేరుమీద ఈ కార్యక్రమంలో



నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడుకొత్తపల్లి రాజయ్య, టౌన్ అధ్యక్షుడు జిల్లా రాజేశ్వర్, చెరివిరాల లక్ష్మీనారాయణ, సిరిపురం రాజేశం, దొంతులచంద్రం, దొంతుల సోమలింగం, దొంతుల రాజు, దొంతుల ప్రవీణ్ పాల్గొన్నారు.

## బీఎన్ఆర్‌కెఎస్ సంఘం పట్టణ అధ్యక్షులుగా కొల్లూరి రవి

బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలకేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులుగా కొల్లూరి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుల ఇరుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్, సహాయ





కార్యదర్శిగా అల్వాల్ రాజు, కోశాధికారిగా కుకూడాల పాండురంగం, ఆర్గనైజర్ గుడ్ల మనోహర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కొల్లూరిరవి మాట్లాడుతూ నాకు ఇచ్చినటువంటి ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల అభివృద్ధి కోసం పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, కిశయ్య, గంధమల్ల కిష్టయ్య, రాగిరి మురళి, సత్తయ్య, కర్రె రవికుమార్, అల్వాల నాగరాజ్, ఎద్దు వెంకటేశం, భావండ్లపల్లి బాలరాజ్, టేకులపల్లి సంపత్, గంధవల్ల జంపయ్య, జంధ్యాల ఉపేందర్, దేవరకొండ వెంకటయ్య, రాగిచెటి కిషన్, కుక్కుడాల పుల్లయ్య, జనగాం జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దునాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలతో కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది: మాజీ ఎమ్మెల్యే పెద్ది

చెన్నారావుపేట,డిసెంబర్ 19,(ప్రభాతవార్త) గ్రామపంచాయతీ ఎన్నికలతో అధికార కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్ ఉప సర్పంచ్ లకు పార్టీ కార్యాలయంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో మేజర్ గ్రామాల్లో బిఆర్ఎస్ గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ఓ హెచ్చరిక అన్నారు ఈ గెలుపు వారికి డౌన్ డౌన్ మొదలైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేది ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే అన్నారు. ఈ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని వారిని నిలదీయడం ఖాయమన్నారు. ఇదే స్ఫూర్తి ఐక్యతతో నాయకులు కార్యకర్తలు అంతా పనిచేస్తే వచ్చే అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్దే గెలుపు అన్నారు. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న అధ్యక్షత వహించగా ఎన్నికల మండల కన్వీనర్ జక్కా అశోక్, సొసైటీ చైర్మన్లు చింతకింది వంశీ, మురారి రవి, మండలాధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్ము రాజేష్, అనుముల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు రవి శ్రీనివాస్ నూతన గ్రామ సర్పంచులు కంది శ్వేత, బుర్ర సుదర్శన్ గౌడ్ ,యాట సుధాకర్, ధరావత్ రమేష్, చిలపాక అనిత, మెడబోయిన రజిత, బానోతు వినోద తదితరులు పాల్గొన్నారు.







## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రద్దు చేయడం సరికాదు

దుగ్గొండి, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈసంపల్లి బాబు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం రద్దు పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ నిరుపేదల కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2025 కొత్త బిల్లు తీసుకురావడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా జిరామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. తక్షణమే జిరాంజి చట్టాన్ని రద్దు చేయాలన్నారు. పార్లమెంట్లో చర్చ జరగకుండా ఏకపక్షంగా బిల్లు ఆమోదించడం సరికాదన్నారు. 250 రోజులు పని దినాలు కూలీలకు కల్పించాల న్నారు. 600 రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలను కూలీలకు పనులు దొరకక పట్టణాలకు వలసలకు వెళుతున్నారన్నారు. ఉపాధి హామీ పని కోట్ల మంది వ్యవసాయ కార్మికులు జీవనోపాధి కల్పిస్తుంది అన్నారు. 90 కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు ఇవ్వకుండా 60 శాతానికి తగ్గించడం సరికాదన్నారు. పని దినాలు తగ్గించడం కోసమే కొత్త చట్టం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, అక్క పెల్లి సుధాకర్, కొంగర నరసింహ స్వామి, చల్లూరి మొగిలి, చల్ల నరసింహారెడ్డి, ఇజ్జగిరి కనకమల్లు, కోడం రమేష్, యారా నాగరాజు, ఈసంపల్లి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి పలువురి సస్పెండ్

చెన్నారావుపేట, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురిని బహిష్కరించారు. మండలంలోని తిమ్మరాయుని పహాడ్ గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నాలుగవ వార్డు సభ్యుడు మంద నరేష్ ను సస్పెండ్ చేయడం జరిగిందని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నూతన ఉపసర్పంచ్ రవి లు తెలిపారు. అలాగే మండలంలో బోజేరువు గ్రామంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నూకల సాంబరాజు, యాకయ్యలను సస్పెండ్ చేయడం జరిగిందని గ్రామ పార్టీ అధ్యక్షుడు పాయిరాల ఐలయ్య తెలిపారు. వీరిని ఎమ్మెల్యే ఆదేశాల మేరకే సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. పార్టీతో ఇకపై ఎలాంటి సంబంధం లేదన్నారు.

## ఘనంగా క్రిస్మస్ క్యారెల్స్ వేడుకలు

చెన్నారావుపేట, డిసెంబర్ 19, (ప్రభాతవార్త) క్రైస్తవ మతస్తులు క్రిస్మస్ క్యారల్స్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గురిజాల గ్రామంలో చర్చి పాస్టర్ రెవ. ఇ. సహోదర్ ఆధ్వర్యంలో భక్తుల ఇండ్ల వద్దకు క్యారల్స్‌తో వెళ్లి పలు సందేశాలు ఇచ్చారు. క్రీస్తు యొక్క పుట్టుక శుభాకాంక్షలు తెలుపుతూ వారికి శాంతి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో బందారి భిక్షపతి గట్ల హనుక్, మర్రి రమేష్, గాండ్ల మంజుల, హేమలత, శారద, సుమలత, స్వర్ణలత, అఖిల తదితరులు ఉన్నారు.






# అగ్రకుల నేతల కుట్రలకు తలవంచను

**-ప్రజల పక్షాన పోరాటం ఆపేది లేదు**

**-ఓటమిని గౌరవిస్తా..కానీ కుతంత్రాలను ఎండగడతా**

**-బహుజన ఆడబిడ్డను ఎదుర్కోలేక అధికార పార్టీ కుట్ర రాజకీయాలు**

**-బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత**

మహదేవపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ ప్రజానీకానికి నా హృదయపూర్వక నమస్కారాలను తెలియజేస్తూ, గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నన్ను ఆదరించిన ఓటర్ మహాశయులకు వినమ్ర పూర్వక పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నానని కేదారి గీత పేర్కొన్నారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజసిద్ధమైనవని నమ్ముతున్నానని, ఈ ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నాను, కానీ ఒక బిసి బిడ్డపై గెలుపు కోసం అగ్రకుల పాలకులు, ప్రత్యర్థులు పన్నిన కుట్రలు కుతంత్రాలను ప్రజలకు తెలియచేయ తలచుకున్నట్లు ప్రకటించారు. ఒక బహుజన ఆడ బిడ్డను ప్రజాస్వామ్యయుతంగా గెలువలేని అధికార పార్టీ అగ్ర నాయకుడు తన వంది మాగదుల చేత చేయించిన కుట్రలను అమాయకమైన నా బహుజన జాతి బిడ్డలు పసికట్టలేక ఉచ్చులో పడిపోయారన్నారు. పార్టీ తరుపున ఒక అభ్యర్థిని, పక్క పార్టీ ఓట్లను చీల్చడానికి మరో అభ్యర్థిని నిలబెట్టి పన్నిన కుట్ర



అని, అభ్యర్థి భర్త విడుదల చేసిన వీడియోతో తేటతెల్లం అయిందన్నారు. అధికార పార్టీ నాయకులు ఒక మహిళను నేరుగా ఎదురుకునే దమ్ములేక కుట్ర రాజకీయాలకు పాల్పడినా నాకు అండగా నిలిచిన మహాదేవపూర్ ప్రజలకు ధన్యవాదములు తెలియజేస్తు న్నట్లు ప్రకటించారు. అగ్రకుల నాయకుల కుట్రలు కుతంత్రాలు ఎంతోకాలం సాగవని, పోరాట పటిమను నర నరాన పట్టించుకున్న నా బహుజన సమాజం చేతిలో మీకు మీ తొత్తులకు గుణపాఠం తప్పదని ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేస్తు, ప్రజా తీర్పును శిరసావహిస్తానని, నన్ను ఆదరించిన నా ఓటరు దేవుళ్ళకు మరోసారి పాదాభివందనాలు తెలియచేసుకుంటున్నట్లు ప్రకటించారు.

## తాడిచర్ల సర్పంచ్ బండి స్వామికి ఘన సన్మానం

మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచెర్ల మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా భారీ మెజారిటీతో గెలుపొందిన బండి స్వామిని గ్రామంలోని మంచి మనసుల టీం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ..తనపై ఎంతో అభిమానంతో గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచి మనుషుల టీం సభ్యులు కోట నవీన్, ఎస్.కె చాంద్ పాషా, ఆకుల ఓదెలు, వాటర్ ప్లాంట్ రవీందర్, బూడిద ప్రశాంత్, ఆకుల శివమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండే యూరియా బుకింగ్

**-రైతులందరు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి**

**-మండల వ్యవసాయ అధికారిణీ బొల్లంపల్లి శ్రీజ**

మల్హర్‌రావు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండలం లోని కొయ్యూరు రైతు వేదికలో శుక్రవారం మండల ఎరువుల డీలర్లతో మండల వ్యవసాయ అధికారిణీ బొల్లంపల్లి శ్రీజ ఎరువుల బుకింగ్ ఆప్ పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ ఎ ా ం మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ నూతనంగా ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ యాప్ గురించి రైతులకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయాలని డీలర్లను కోరారు. అదేవిధంగా ప్రతి రైతు ఎరువుల బుకింగ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని తమ వివరాలను అనగా ఫోన్ నెంబర్, పట్టాదారు పాసుబుక్ నెంబర్, పంట వివరాలను నమోదు చేయాలని రైతులను కోరారు. వచ్చే సోమవారం నుండి నూతన విధానం ద్వారా మాత్రమే యూరియా పంపిణీ జరుగుతుందని ఆమె వివరించారు. రైతులు యూరియా కోసం సొసైటీ లేదా ఎరువుల దుకాణం ముందు నిరీక్షి ంచవలసిన అవసరం లేకుండానే తమకు కావలసిన యూరియాను ఇంటి వద్ద నుండే బుక్ చేసుకోవచ్చు అని తద్వారా రైతులకు సమయము, శ్రమ వృధా కాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు ఇట్టి ఆప్ గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు మరియు నాన్ డిజిటల్ సైన్ రైతులకు కూడా యూరియా బుక్ చేసుకునే సదుపాయం యాప్‌లో పొందుపరిచారని ఏవో తెలిపారు. మొబైల్ నెంబర్ తో యాప్ లో లాగిన్ అయిన రైతు తన పట్టాదారు పాసుపుస్తకం నెంబరు ఎంటర్ చేసి ఓటిపి పొందుతారని ఓటిపి ఎంటర్ చేసిన తర్వాత తమ భూమి వివరాలు యాప్‌లో కనిపిస్తాయని అప్పుడు సాగు చేస్తున్న విస్తీర్ణం పంట వివరాలు నమోదు చేసిన తర్వాత యూరియా బస్తాలను బుక్ చేసుకొనేటప్పుడు సమీప ఎరువుల డీలర్ వివరాలు కనిపిస్తాయని అందులో రైతుకు నచ్చిన డీలర్ ను ఎంచుకొని యూరియా బుక్ చేసుకోవచ్చు అని ఆమె వివరించారు. యూరియా బుక్ చేసుకున్న రైతుకు తన మొబైల్‌కు బుకింగ్ ఐడి వస్తుందని అట్టి ఐడీని రైతు ఎంచుకున్న డీలర్‌కు చూపించి యూరియా బస్తాలు పొందవచ్చునని వివరించారు.

## కోటగుళ్ళు దేవాలయానికి రూ.16 వేలతో గంట బహుకరణ

భూపాలపల్లి(గణపురం), డిసెంబర్ 19, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి ములుగు వెంకటాపూర్‌కు చెందిన తౌటు రెడ్డి స్వర్ణలత-భాస్కర్ రెడ్డి దంపతులు రూ.16 వేలతో 11 కిలోల గంటను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు దేవాలయానికి గంటను బహూకరించిన తౌటు రెడ్డి స్వర్ణలత-భాస్కర్ రెడ్డి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుంది..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ ్మ నరసింహా స్వామి వారి కల్యాణ వం ఎ ా ో త్ ్స వం నిర్వహిస్తున్న సందర్భంగా వెుట్ట వెుదటి సారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్వాగతం పలికి శ్రీ యాదాద్రి లక్ష్మీ ్మ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే శ్రీ యాదాద్రి లక్ష్మీ ్మ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ ్మ నరసింహ స్వామి రథం మొట్ట మొదటి సారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయం అని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏఓ మురళీధర్ రావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజ్ఞానానికి బాటలు

**-నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**-ఆగ్రో ఫౌండేషన్ ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీకాంత్**

మహాముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలకు పుస్తకాల బహుకరణ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌డీఫ్‌సి బ్యాంకు సహకారంతో మహాముత్తారం ప్రాజెక్టు పరిధిలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి అన్ని రకాల విజ్ఞాన సామాజిక అరోగ్య సంబంధ విలువైన పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ..నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వివిధ పాఠశాలల్లో కావాల్సి న వనరులు సమకూర్చుకోవడంతో పాటు విద్యార్థుల అవసరాలను తీర్చడంలో నేషనల్ ఆగ్రోస్ ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. తమ సంస్థ రీజినల్ కో-ఆర్డినేటర్ రంగస్వామి మేనేజర్ రూబన్ సహకారంతో వివిద పాఠశాలలను దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని శ్రీకాంత్ అన్నారు. అట్టి గ్రంథాలయ పుస్తకాలను పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సకరం నాయక్, పాఠశాల గ్రంథాలయ ఇంచార్జ్ పెనుకుల యాదగిరికి అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సకరం నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివి విజ్ఞానవంతులు కావాలని, గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం అన్నారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సుంకు చంద్రగల, జి.సుధాకర్ రెడ్డి, పిఈటి పి.వెంకటేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి కొత్త నిబంధన

**-మహాముత్తారం మండల వ్యవసాయా అధికారిణీ గడ్డం అనూష**

మహాముత్తారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ప్రభుత్వం యూరియా ఇబ్బంది లేకుండా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ప్రవేశపెట్టిందని, ఈ యాప్ ద్వారా నేటి నుండి యూరియా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకుని కొనుగోలు చేసుకోవాలని మహాముత్తారం మండల వ్యవసాయ అధికారిణీ గడ్డం అనూష తెలిపారు. బుక్ చేసుకోకుండా రైతు యూరియా కొనుగోలు చేయలేరని, రైతులు ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకొని తమ మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి తమ పట్టా పాస్ బుక్ నెంబరు పంట వివరాలు నమోదు చేసి యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లా మొత్తంలో ఏ షాప్‌లో ఎంత యూరియా ఉన్నది అనేది చూపిస్తుందని, రైతులు తమకు వీలుగా ఉన్న షాప్‌లో యూరియా బుక్ చేసుకోవచ్చునని తెలిపారు.

## హై స్కూల్ స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ స్థాయి విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక ఎం.ఆర్.సి.కార్యాలయంలో వినియోగదారుల చట్టం, హక్కులు, బాధ్యతలపై ఈ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, జిల్లా వినియోగదారుల చట్టం జనరల్ సెక్రటరీ ఈగ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టం పై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వినియోధారుల హక్కుల చట్టం ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో హాజరుకావాలని తెలిపారు. కాగా మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి జీ.వైష్ణవి కేజీబీవి, ద్వితీయ బహుమతి కె.శ్రీహర్ష మోడల్ స్కూల్, అమీనాబాద్, తృతీయ బహుమతి ఏ.సాత్విక హైస్కూల్ ఉప్పరపల్లి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర రావు, అనుపమ, యాకుబ్, తేజస్విని, ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి సీఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్న ప్రసాద వితరణ

నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మార్గశిర మాసం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శివాలయంలోని వేకువజాము నుండే దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణతో పాటు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి పట్టణ వాస్తవ్యులు మట్ట.పాండు స్వప్న. దంపతుల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పెండోట మురళీ మోహనా చారి, దేవాలయ కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్, మార్త మార్కండేయ, పడాల మురళి, ముత్యాల కుమారస్వామి, మురికి మనోహర్ రావు, ఉప్పుల రాజేష్, మార్త రాజేంద్రప్రసాద్, పురం సతీష్, మురికి అనుదీప్, స్థానిక భక్తులు పురం మోనిక, నాగెల్లి లక్ష్మి దేవిక, వైనాల సుస్మిత, వెలగందుల ధనలక్ష్మి, ఉప్పుల కావ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్త రవీందర్ గుప్తా మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు మన రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం వేల అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.

## వైద్య ఖర్చులకు సహాయం అందించిన జనం కోసం మనం

అశ్వాపురం ప్రభాతవార్త డిసెంబర్ 19

మండలంలోని కళ్యాణపురం గ్రామానికి చెందిన యడవల్లి రాజేష్, వెన్నెల దంపతుల కుమారుడు 3నెలల వయసుగల ఆశ్రయ్ కామెర్లు వచ్చి ఊపిరితిత్తుల లో ఇన్ఫెక్షన్ తో బాధ పడుతుంటే మణుగూరు హాస్పిటల్ లో పరీక్ష చేయించగా పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళారు. కూలీపనులు చేసుకునే వాళ్ళు హాస్పిటల్ ఖర్చులకు ఇబ్బంది పడుతున్నారని తెలిసి స్పందించిన మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు హైదరాబాద్ లోని హాస్పిటల్ కి వెళ్ళి కుటుంబ సభ్యులను కలిసి బాబు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని 20వేల రూపాయలను సహాయంగా అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వాసిరెడ్డి పవన్ కుమార్ , భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

# భర్తను కాపాడాలంటూ భార్య వేడుకోలు

**-నిరుపేద కుటుంబాన్ని చిదిమేసిన కారు ప్రమాదం**

**-63 రోజులుగా ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యుడు**

**-దాతలు సాయం చేసి ఆదుకోవాలని వేడుకలు**

దుగ్గొండి, డిసెంబర్19, ప్రభాతవార్త

రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం..ఇద్దరు పిల్లలు భార్యతో జీవితం చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అంటూ ఆనందంగా గడిచిపోతుందనుకునే సమయంలో కారు ప్రమాదం రూపంలో విధి వంచించింది. గత 63 రోజులుగా ఆ యువకుడు ప్రాణాలతో పోరాడుతున్నాడు. భర్త ప్రాణాల కోసం భార్య, కొడుకు లేచి నిలబడితే చూడాలని తల్లి తల్లడిల్లుతున్న ఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...అక్టోబర్ 16వ తేదీన లా సెట్ కౌన్సిలింగ్ ఉందని శివ స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన కారు శివ ప్రయాణిస్తున్న కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శివకు తీవ్ర గాయాలు అయ్యాయి. శివను హుటాహుటిన వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో శివ పక్కటెముకలు, తొంటి విరగగా.. ప్యాంక్రియాసిస్ గ్రంధికి తీవ్ర గాయాలయ్యాయి. వాతి ఎముకలు రెండు వైపులా విరిగి శరీరం లోపల గుచ్చుకున్నాయి. ఊపిరితిత్తులు, పేగులకు లోతుగా దిగడంతో అంతర్గతంగా విపరీతంగా రక్తస్రావమైంది. ప్యాంక్రియాసిస్ గ్రంధి దెబ్బతినడంతో దాంట్లో నుంచి ఎంజైములు లీకేజీ కావడంతో కడుపులో ఇన్ఫెక్షన్ పెరుగుతోంది. అది కాస్త కిడ్నీల వద్దకు చేరుకుని గడ్డల రూపంలో మారడంతో పరిస్థితి మరింత విషమంగా మారింది. అయితే.. ఈ ఇన్ఫెక్షన్‌ను తొలగించాలంటే రెండు సార్లు సర్జరీ చేయాలని వైద్యులు సూచించారు. అదే సమయంలో ఇన్ఫెక్షన్‌ను 30-40 రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు చెప్పారు. పది రోజుల క్రితం తొలి దఫాగా ప్యాంక్రియాసిస్ సర్జరీని పూర్తి చేశారు. రెండో దఫాప్యాంక్రియాసిస్ ఇన్ఫెక్షన్ సర్జరీ పూర్తయితేనే విరిగిన తుంటికి ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. రెండు నెలలుగా ఆస్పత్రిలోనే ఉండడం రోజుకు రూ.లక్షకు పైగా



ఖర్చు కావడంతో ఇప్పటి వరకు దాదాపు రూ.50 లక్షలకు పైగా ఖర్చు అయింది. మరో 30 లక్షల అవసరం శివను కాపాడుకు నేందుకు కుటంబసభ్యులు తాహతుకు మించి అప్పులు చేసిమరీ ఉన్నదంతా పెట్టారు. మరో మరో సర్జరీ చేయడానికి 20 రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంచాలి. అందుకోసం మరో రూ.30 లక్షల వరకు ఖర్చు కానుంది. మరో సర్జరీ చేస్తేనే శివ సురక్షితంగా బయటపడగలుగుతాడని వైద్యులు అంటూన్నారు. రెండో దఫా ప్యాంక్రియాసిస్ సర్జరీ పూర్తయితే శివను ప్రాణాలు నిలబడతాయని.. సీఎం రేవంత్ రెడ్డి, దాతలు తమ పరిస్థితిని అర్థం చేసుకొని సహాయం చేయాలని కోరుతున్నారు. కాగా బుధవారం నుంచి తొగర్రాయి గ్రామస్థులు చందాలు వేసుకోని శివ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సహాయం చేశారు. శివకు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద పాపకు రెండున్నర సంవత్సరాలు, చిన్నపాపకు కేవలం రెండు నెలలని శివ మళ్లీ లేచి తన పిల్లతో ఆడుకునేలా చేయాలని ఆయన భార్య వేడుకుంటున్నారు.

## గ్రామ పాలన అధికారుల సంఘం ఏకగ్రీవం

నల్లబెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘంను ఆ సంఘ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామ పాలన అధికారుల ( జీపిఓ)సంఘం మండల అధ్యక్షునిగా సానబోయిన సదానందం, ప్రధాన కార్యదర్శిగా బొల్లపల్లి నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా రాగం సుదర్శన్, కార్యదర్శిగా కే క్రాంతి, బి.ఐలేష్, ఉపాధ్యక్షులుగా దాసరి సారంగం, కోశాధికారిగా కె రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎం గోవర్ధన్ ,ఎస్ రాకేష్, ఎస్ సందీప్, రాజేష్, శ్యామ్, సిహెచ్ ఆరోగ్యం ఉపేందర్, చిరంజీవి, పైదయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ స్థానిక తాసిల్దార్ ముప్పుకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. నూతన కమిటీకి తాసిల్దార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిర్దవర్ మాడ సంపత్, అదనపు గిర్దవర్ చామంతి, సీనియర్ సహాయకులు సలీం పాషా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివానిలో సీజన్స్ డే వేడుకలు

నర్సంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త


స్థానిక శివాని పబ్లిక్ స్కూల్ లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు సీజన్స్ డే వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకృతిలో వచ్చే మార్పులను ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. వేసవి, వర్ష, శీతాకాలాలకు సంబంధించిన ఆహారపు అలవాట్లు, దుస్తులు, పండుగల ప్రాముఖ్యతను ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెలుగూరి సురేందర్, డైరెక్టర్ గిరిదారి రాహుల్ వర్మ మాట్లాడుతూ ప్రకృతి పట్ల అవగాహన పెంచుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు..



## కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ఎండగడతాం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నెక్కొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ఎండగడతామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ మండలంలో గెలిచినా వార్డు సభ్యులు, ఉపసర్పంచ్, సర్పంచ్‌లను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అరాచకాలను, గొడవలను తట్టుకొని వీరోచిత పోరాటం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నెక్కొండ మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అమీన్ పేటలాంటి గ్రామాలలో ఫలితాలను తారుమారు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా భవిష్యత్తులో నిర్ణయాలు కఠినంగా ఉంటాయన్నారు. చాలాచోట్ల మన పార్టీ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనా వారికి భవిష్యత్తులో విజయం లభిస్తుందన్నారు. ఓటమిపాలైన అభ్యర్థులకు, వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటామని ఎవరు అధైర్య పడద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపు, అబద్ధపు హామీలు ఇచ్చి ఎన్నికలలో గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘాని సూరయ్య, పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, పిఏసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, క్లస్టర్ బాధ్యులు, గెలిచిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా గిరిజన విద్యా వ్యవస్థ బలోపేతం

మంత్రి సీతక్క.
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మొదటి స్థానం రావాలని విద్యార్థులకు
విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలిని సూచన
గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికి చాటేలా మేడారం
సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ.
తాడ్వాయి జంక్షన్ సుందరీకరణకి నిధులు.
సిఐఎస్ఆర్ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన.
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని,విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా గిరిజన విద్యా వ్యవస్తను బలోపేతం చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.తాడ్వాయి జంక్షన్ సుందరీకరణకి నిధులు. తాడ్వాయి మండలం కేంద్రంలో శుక్రవారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్ లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆర్టికల్ 275 1,100.00 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల జూనియర్ కళాశాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మేడారం జాతర 38.00 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన తాడ్వాయి మేడారం జంక్షన్ అభివృద్ధి మరియు సుంద రీకరణ థీమ్స్ లను ప్రారంభించారు. ఏజెన్సీలో గిరిజన విద్యా వ్యవస్థ పటిష్టతకి కృషి.మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుంచి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ విద్య వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు.దానిలో భాగంగానే విద్యార్థుల మెస్ ఛార్జీలను , కాస్మొటిక్ ఛార్జీలను పెంచిన ఘనతకూడా ప్రజా ప్రభుత్వానికే దక్కిందని , విద్యార్థుల చదువు తో సమాజం అభివృద్ధి చెందడం తోపాటు గా వారి ఇల్లు , గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని చెట్లు పెంచుతూ పచదంగా ఉండేలా చూడాలని రహదారి నుంచి కళాశాల ప్రాంగణా ఆవరణలో త్వరలోనే సీసీ రోడ్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్,వర్కర్స్ విద్యార్థులను అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలి సూచించారు. అనంతరం విద్యార్థుల మంత్రి క్రిస్మస్ ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐఎస్ఆర్ నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పన.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం 100 శాతం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని దానిలో భాగంగానే జిల్లాలో నూతన విద్యా భవనాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం తోపాటు సిఐఎస్ఆర్ నిధులతో పాఠశాలలకు కంప్యూటర్ లను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.తల్లి తల్లిదండ్రులు గర్వించేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని ఉన్నత స్థాయికి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారులు , కళాశాల ఉపాధ్యాయులు,ఇతర అధికారులు పాల్గొన్నారు

# డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఏ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్.,ఎన్డిఎంఏ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగి నప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయం లో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్ధతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, వ్యవసాయ, పశు వైద్య, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఫారెస్ట్ లో ఫైర్ గురించి అవగాహన సదస్సు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



బుస్సాపురం(లక్నవరం)సరస్సు సమీపాన ఉన్న అడవులలో నిప్పు అంటుకుంటే చల్లార్చడం ఎలా అనే అవగాహన సదస్సు శుక్రవారం నాడు పసర ఎఫ్ ఆర్ ఓ మాధవి శీతల్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు నిర్వహించడం జరిగింది. అనంతరం ఎఫ్ ఆర్ ఓ మాధవి శీతల్ లక్నవరం కి వచ్చిన పర్యాటకులు,పాఠశాల పిల్లల తో మాట్లాడుతూ అడవులకు నిప్పు అంటుకుంటే జరిగే ముప్పు గురించి మానవాళికి జరిగే ప్రమాదం గురించి పర్యాటకులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ వేణుగోపాల్ రెడ్డి,ఎఫ్ బి ఓ లు దీపులాల్,అర్జున్ రెడ్డి,మోనిక పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం...

సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ



**గోవిందరావుపేట, ప్రభాతవార్త.** గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆరోపించారు. శుక్రవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర చౌరస్తాలో ఉపాధి హామీ పేరు మార్చి నిర్వీర్యం చేయడానికి నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపు కుదించిందని అన్నారు. దేశంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం కోట్లాదిమంది వ్యవసాయ కూలీల ప్రయోజనాల కోసం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని తెలిపారు. సంవత్సరానికి .. 100 రోజులు పని దినాలు లభిస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఈ పథకం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని తెలిపారు .ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో 86 వేల కోట్ల నుండి 60 వేల కోట్లకు కుదించిందని తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ అనుకూల విధానాల అవలంబిస్తూ గ్రామీణ పేదలను విస్మరిస్తుందని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి దాని జవసత్వాలు లేకుండా చేయడం సబబు కాదని అన్నారు. ఈ విషయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి,గుండు రామస్వామి, కదారి నాగరాజు ,కొట్టే కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ, కన్నోజు సదానందం,గుండు లెనిన్, కందుల రాజేశ్వరి,మంచాల కవిత, పిట్టల అరుణ్,సిరిపల్లి జీవన్, డాక్టర్ ఐలయ్య ,మడకం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పురావస్తు శాఖ అనాలోచిత వైఖరి

– రామప్ప రైతుల జీవనాధారంపై దెబ్బ..

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం పరిసర ప్రాంతంలో ఉన్న వందల సంవత్సరాల పురాతన సాగునీటి కాలువను ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా పూడ్చివేయడం ద్వారా పురావస్తు శాఖ అనాలోచిత దౌర్జన్యానికి పాల్పడిందని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. పాలంపేట, కేశవాపూర్, నర్సాపూర్, పాపయ్యపల్లి, గ్రామాలకు చెందిన రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఈ కాలువ ద్వారా ఇప్పటివరకు 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు సాగునీరు అందుతూ ఉండేది. ఈ కాలువే గ్రామంలోని చిన్న మరియు సన్నకారు రైతుల కుటుంబాలకు ఏకైక జీవనాధారం. రామప్ప దేవాలయ అభివృద్ధి నిమిత్తం సుమారు 40 సంవత్సరాల క్రితం రైతులు తమ పట్టా భూములను దేవాదాయ శాఖకు అప్పగించినప్పటికీ, సాగునీటి హక్కును ఎప్పుడూ వదులుకోలేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.అయితే ఇటీవల పురావస్తు శాఖ మరియు దేవాదాయ శాఖకు చెందిన అధికారులు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండానే, రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే, ఎలాంటి ప్రత్యామ్నాయ సాగునీటి ఏర్పాట్లు చేయకుండా, ఈ కీలకమైన పురాతన కాలువను పూర్తిగా పూడ్చివేశారు.ఇది కేవలం అధికార నిర్లక్ష్యం కాదు, రైతుల జీవనంపై జరిగిన దౌర్జన్య చర్యగా రైతులు ఆరోపిస్తున్నారు.ఈ చర్య కారణంగా ప్రస్తుతం 100 ఎకరాలకు పైగా సాగు భూములు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. మరో 15 రోజులలో రబీ పంట వేయాల్సిన అత్యంత కీలక సమయం ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదనలో ఉన్నారు. గ్రామంలోని రైతులందరూ సాధారణ చిన్న, సన్నకారు రైతులు కావడం వలన సాగు నీరు అందకపోతే పంటలు నాశనం కావడం, అప్పుల భారం పెరగడం, కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతు కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురై, ఆత్మహత్యల అంచుకు చేరుకునే ప్రమాదం



ఉందని రైతులు కన్నీళ్లతో హెచ్చరిస్తున్నారు. ఈ దౌర్జన్య చర్యపై రైతులు ములుగు జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్కతో పాటు పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు అత్యవసర ఫిర్యాదులు అందజేశారు తమ సమస్యకు పరిష్కారం చూపి న్యాయం చేయాలని కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరమల్ల శ్రీనివాసరావు, మండ కొమురయ్య, పంతుల ఐలయ్య, ముసిగింపుల గోపయ్య, కడారి మల్లేష్, భాష బోయిన రవి, తడుక బాబు, కుమార్, గాదె రాజ నరసయ్య, పైడాకుల మల్లేష్, జంబుల రాజయ్య, నరసయ్య, దేవేందర్, మహేందర్, తదితర రైతులు పాల్గొన్నారు.




## తాటి చెట్టు పైనుండి కింద పడిన గౌడన్న

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర గ్రామంలో శుక్రవారం నాడు తాటి చెట్టు ఎక్కే క్రమంలో తాటిచెట్టు పై నుండి జారిపడిన కక్కెర్ల మహేష్ గౌడ్. కింద పడడం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం అధికారులు, పస్రా గ్రామానికి చెందిన కక్కెర్ల మహేష్ గౌడ్ తన విధి నిర్వాహనలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 8 గంటలకు తాటి చెట్టు ఎక్కుచుండగా ప్రమాదవాషత్తు కాలు జారీ కిందపడటం జరిగింది. మహేష్ గౌడ్ ను సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్,మరియు తోటిగీత కార్మికులు కుటుంబ సభ్యులు 108 వాహనం లో ములుగు ఏరియా హాస్పిటల్ తీసుకొని పోగా మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం కి తరలించడం జరిగింది. ఈ ప్రమాదంలో మహేష్ కు చెయ్యి విరిగి బొక్క బయటకు రావడం,కాళ్లకు చాతికి నడుము కు బలమైన దెబ్బలు తగిలినయి.కావున బాధితునికి తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం మరియు తాడి కార్పొరేషన్ ద్వారా సహాయం అందించి ఆదుకోవాలని సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్,గుండెబోయిన రవిగౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ విద్య, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విద్యార్థికి పూర్తిస్థాయిలో అందాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. డిసెంబర్ 19**



ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖలు, లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత, నిర్ధారణ, బ్యాంకు ఖాతాల ధ్రువీకరణ వంటి అన్ని దశలను సమయ పాలనతో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, ఆధార్ సీడింగ్ సమస్యల వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా లీడ్ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. 50 శాతం దరఖాస్తులు పూర్తిచేసిన మండలాలు 100 పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని ఎం ఈ ఓ లకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు . జిల్లాలో 6 శాతం ఉన్న స్కాలర్షిప్ దరఖాస్తులను 60 పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



జిల్లా కు అభినందనలు తెలియజేశారని, ఇది అందరి సమిష్టి కృషి అని తెలిపారు. 100 దరఖాస్తులు పూర్తిచేసిన తిరుమలగిరి సాగర్ ఎం ఈ ఓ ను కలెక్టర్ అభినందించారు. విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు విద్యాసంస్థల స్థాయిలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులు స్కాలర్షిప్లకు దూరం కాకుండా పర్యవేక్షణ చేసి స్కాలర్షిప్ అందే విధంగా చూడాలని అన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శశికళ లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ శ్రామిక్,తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్కని మర్యాద పూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.

శాలువాతో సత్కరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న.



**మంగపేట డిసెంబర్19, ప్రభాతవార్త.** హైదరాబాద్ లోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నివాసం ప్రజా భవన్ వద్ద ఈరోజు మంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసి పంచాయతిరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు శాలువా తో సత్కరించి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గౌరవ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ని కలిసి నాకు ఈ అవకాశం కల్పించినందుకు మంత్రి సీతక్క కి అదేవిధంగా నాపైన నమ్మకం తో మీ చొరవ మరువలేనిది ఈ బాధ్యత ను అప్పగించినందుకు ధన్యవాదములు తెలిపి శాలువా తో సత్కరించిన పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ఈ కార్యక్రమం లో. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,జిల్లా కార్యదర్శి ఆకు పవన్, సీనియర్ నాయకులు. మాజీ మల్లూరు దేవస్థానం చైర్మన్ చిట్యాల పురుషోత్తం, గంగినేని శేషగిరి, బట్టర్శెట్టి గౌతమ్,నిమ్మల రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నల్గొండ రూరల్ డిసెంబర్ 19, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ మైనార్టీల గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో 3వ జిల్లా స్థాయి ఆటలు మరియు క్రీడల పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నల్గొండ పట్టణంలోని ఎస్ఎల్బీసీ లో గల టిజిఎంఆర్ బాలుర పాఠశాల వేదికగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా సంబరాలు డిసెంబర్ 19 నుండి డిసెంబర్ 21, 2025 వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. “మార్లో అప్నీ బాజీ“అనే నినాదంతో జరుగుతున్న ఈ పోటీలలో జిల్లా నలుమూల నుండి మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వారిలో శారీరక దారుఢ్యాన్ని మరియు పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఈ ఖేల్ జోష్ఖీ వేదికగా నిలుస్తుంది. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, ఈ పోటీలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ సెక్రటరీ ఎం ఏ ఖయ్యూం ఇచ్చేశారు. గౌరవ అతిథులుగా ఆర్. ఎల్. సి. జి. శ్రీకాంత్, అధికారులు ప్రభు, మరియు అబ్దుల్ హమీద్, డీపీసి సురేష్ పాల్గొన్నారు. వీరితోపాటు ప్రత్యేక అతిథిగా ఏఏ ఖాన్, మరియు హోషం హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ క్రీడా పోటీల నిర్వహణలో వేణుగోపాల్ ఆతిధ్య పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వివిధ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, మునీర్, వెంకటరెడ్డి, ఫారుక్ శ్రీనివాస్, వినోద్, ఉమా మరియు బాలకృష్ణ తదితరులు పర్యవేక్షించారు. డిసెంబర్ 19 నుండి 21 వరకు జరిగే ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటనున్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఏ ఖయ్యూం మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రమశిక్షణ మరియు పట్టుదలతో ఆడి గెలవాలని పిలుపునిచ్చారు. “మార్లో అప్నీ బాజీ“ అనే స్ఫూర్తితో విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. మొదటిరోజు జరిగిన వివిధ క్రీడల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు ఈ వేడుకలో పాఠశాల ప్రాంగణం క్రీడాకారులతో కోలహాలంగా సందడిగా మారింది.

# జాతరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించండి

## సురక్షితంగా గమ్యస్థానం చేరండి

## ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి పి. సోలమన్

డిసెంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



శుక్రవారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయం నందు వరంగల్ రీజియన్ లోని 9 డిపోల మేనేజర్లతో మేడారం జాతర 2026 సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డిపోల వారీగా ఆపరేషన్లకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది. మేడారం జాతర2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు జాతర జరగనుందని, జాతరకోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం, గత జాతర సందర్భంగా నడిపిన బస్సులు, ప్రయాణికుల కొరకు చేసిన ఏర్పాట్లను ఈ జాతరలో నడపవలసిన బస్సులు, చేయవలసిన ఏర్పాట్లు మరియు సిబ్బందికి, ప్రయాణికుల సౌకర్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జాతరలో ప్రైవేట్ వాహనాల వల్ల జాతర సమయంలో ప్రమాదాలు కూడా జరిగాయి. కావున అమ్మవార్లను దర్శించుకోవడానికి మేడారం వచ్చే భక్తులందరూ ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని కోరడం జరిగింది. సురక్షి తంగా మేడారం చేరుకొని సమ్మక్క సారలమ్మ దీవెనలు అందుకోవాలని కోరడం జరిగింది. మేడారం జాతర 2026 సందర్భంగా టీజీఎస్ ఆర్టిసి రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 4000 బస్సులను భక్తుల సౌకర్యార్థం నడుపుతుందని, ఆర్టీసీ బస్సులలో మహాలక్షి ్మ ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుందని తెలపడం జరిగింది. మరియు అధికారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం గురించి ప్రయాణికులు అందరికీ తెలియజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శనం. విజయభాను వరంగల్ రీజనల్ మేనేజర్, కేశరాజు భానుకిరణ్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్), పి. మహేష్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్), మల్లేషయ్య ఏ.టీ.ఎం. హనుమకొండ బస్ స్టేషన్, డి. సైదులు పిఓ, రవీందర్ ఏవో, ధరం సింగ్ హన్మకొండ డిపో మేనేజర్, పి.ఆర్పిత, వరంగల్ 1 డిపో మేనేజర్, యం. రవిచందర్, వరంగల్ 2 డిపో మేనేజర్, రాంప్రసాద్ పరకాల డిపో మేనేజర్, అమంచ ఇందు, భూపాలపల్లి డిపో మేనేజర్, కే. ప్రసూనలక్షి ్మ, నర్సంపేట డిపో మేనేజర్, కళ్యాణి మహబూబాద్ డిపో మేనేజర్, స్వాతి జనగాం డిపో మేనేజర్, మరియు అన్ని డిపోల ట్రాఫిక్ మరియు మెకానికల్ సూపర్వైజర్లు పాల్గొనడం జరిగింది.




## నవ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మానసా దేవి అమ్మవారికి అభిషేకం

ధర్మసాగర్ డిసెంబర్ 19 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం లోని కేశవ నగర్ గ్రామ సమీపంలో గల క్యాతంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఓషధీశ్వర మానసా దేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు గంట సీతారామారావు రాధాదేవి ఆధ్వర్యంలో నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మానసా దేవి అమ్మవారికి విశేష అభిషేకము 46వ రుద్ర సహిత చండీహోమము మహాఅన్నప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన క్యాతంపల్లి సర్పంచ్ గంగారపుబాలస్వామి కేశవ నగర్ సర్పంచ్ జయ రాజేందర్ నర్సింగరావుపల్లి సర్పంచ్ యాద శోభారాణి కుమారస్వామి సాయిపేట సర్పంచ్ ఆడాలి లక్షి ్మ నాగరాజు ఎలుకుర్తి సర్పంచ్ నరిశెట్టి సుధాకర్ కవితలను ఘనంగా రుద్రసహిత చండీహోమం నిర్వహించిన సందర్భంగా ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్య ఉపాసకులు గంటపవన్ శర్మ వారిని సన్మానించి భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం కు సహకరించవలసిందిగా ప్రజా ప్రతినిధులను భక్తులు కోరడం జరిగినది.

## ఎల్ఐసి ఏఓఐ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

డిసెంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




ఎల్ఐసి ఏవోఐ 22వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వరంగల్ డివిజన్ ఆఫీసులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈవోఐ డివిజన్ అధ్యక్షుడు కటకం స్వామి వరంగల్ డివిజన్ ఆఫీస్ లో బ్యానర్ ఆవిష్కరణ చేసి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏఓఐ వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కమటం స్వామి తోపాటు డివిజన్ ప్రధానకార్యదర్శి పడిదం కట్టస్వామి, ఐసియుయు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధానకార్యదర్శి ప్రభాకర్, డివిజన్ కమిటీ మెంబర్స్ రాజబోయిన శ్రీధర్ రాజు, అడ్లూరిభిక్షపతి, నర్సంపేట బ్రాంచి వర్కింగ్ ప్రెసిడెంట్ మర్థ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ విభాగంలో మహిళ, పురుషుల కబడ్డీ సెలక్షన్స్

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లా సీనియర్ మహిళా పురుషుల కబడ్డీ టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ 21 122025 ఆదివారం రోజున హసన్ పర్తి మండలంచింతగట్టు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో జరుగును హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ గారి ఆదేశాల మేరకు హసన్ పర్తి కబడ్డీ జోన్ ఆధ్వర్యంలో చింతగట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎరుకొండ శ్రీనివాస్ గారు నిర్వహిస్తున్నారు. ఇందులో సెలెక్ట్ అయిన క్రీడాకారులు కరీంనగర్ జిల్లాలో డిసెంబర్ 25 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు ..మహిళలు: 75కిలోలు అబ్బాయిలు: 85కిలోల బరువు గల క్రీడాకారులు పాల్గొనాలని ఓ ప్రకటనలో హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి తెలియజేశారు:గమనిక: క్రీడాకారులు అసోసియేషన్ బాధ్యులు ఉదయం 8గంటల వరకు చింతగట్టు హై స్కూల్ లో హాజరుకాగలరు.

## లేబర్ కోర్ట్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

ప్రభాతవార్త సుబేదారి:





తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్స్ నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 నిర్వహణలో భాగంగా ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కంలేబర్ కోర్టులో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తికంచైర్మన్ డా. కే. పట్టాభి రామరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ప్రతి శుక్రవారం ఒక పారా లీగల్ వాలంటీర్ మరియు ఒక లీగల్ ఎయిడ్ ఉంటారని, వారి ద్వారా సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తికంసెక్రటరీ శ్రీ జి. రామలింగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, హనుమకొండ గారు, లేబర్ కోర్ట్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపర్తి సర్పంచ్ కి సన్మానం

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 19

రాయపర్తి మండల కేంద్రంలో సర్పంచ్ నివాసంలో రాయపర్తి సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి నీ రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి,ఎస్ వి ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీవో మూర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచిగా ఎన్నుకున్న ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ నిత్యం త్రాగునీరు వీధి దీపాలు పరిసరాల పరిశుభ్రతను, విద్య, వైద్యం, పాటించినట్లయితే గ్రామంలో సమస్యలను పరిష్కారానికి మార్గదర్శకం అవుతావని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్, ఎండి గౌస్ ఖాన్, చేగొండ ప్రశాంత్, కోల పవన్ గౌడ్, కోతి వీరన్న, సదరపు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బేతేస్తా బాప్టిస్ట్ చర్చిలో ఐక్య క్రిస్మస్ వేడుకలు

డిసెంబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ 53వ డివిజన్ నయీమ్ నగర్ లష్కర్ సింగారంలోని బేతేస్తా బాప్టిస్ట్ చర్చిలో ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విష్ణు రెడ్డి హాజరయ్యారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని స్థానిక నేత మట్టెడ అనిల్ ఏర్పాటు చేసిన దుస్తువులను పాస్టర్ కుటుంబ సభ్యులకు విష్ణు రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, ఐక్యత, సేవ భావనలే క్రిస్మస్ సందేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, పాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వికలాంగురాలైన నాగమణికి చేయూత

## నేతాజీ సర్వీస్ టీమ్ మచ్చాపూర్

**గీసుగొండ ప్రభాతవార్త:**



గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన కోల అగయ్య కూతురు నాగమణి పుట్టుకతోనే వికలాంగురాలు. నడవలేని స్థితిలో ఉన్న ఆమె జీవితం అనేక కష్ట నష్టాలతో సాగుతోంది. ఆరు సంవత్సరాల క్రితం తల్లి మృతి చెందడంతో, తండ్రి అగయ్యే (తల్లి–తండ్రి) పాత్రలను పోషిస్తూ కూతురిని చూసుకుంటున్నారు. తండ్రి–కూతురు ఇద్దరూ ప్రభుత్వ పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని తెలుసుకున్న నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించారు. నాగమణి దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన టీమ్, మానవతా దృక్పథంతో ఆమెకు వీల్‌చేర్ అందజేయాలని నిర్ణయించింది. నేతాజీ సర్వీస్ టీమ్ కార్యదర్శి బరుపాటి అనిల్ చేతుల మీదుగా నాగమణికి వీల్‌చేర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా అగయ్య మాట్లాడుతూ, ఈ సహాయం తన కూతురి జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ నేతాజీ సర్వీస్ టీమ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ బోరకుంట్ల ప్రకాష్, నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు బరుపాటి అనిల్, చెల్పూరి హరీష్, మంద సాయి, కిరణ్‌లతో పాటు వార్డు సభ్యులు అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే తమ లక్ష్యమని నేతాజీ సర్వీస్ టీమ్ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.




## ప్రమాద భరితంగా మారిన గీసుగొండ "ఉన్నత పాఠశాల" ప్రధాన రహదారి పిల్లర్లు

**గీసుగొండ ప్రభాతవార్త :**



గీసుగొండ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధాన రహదారి రెండింటికి రెండు పిల్లర్లు పగిలి పాఠశాల ఆర్చి క్రింద పడే అవకాశం ఉంది. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆ ప్రాంగణము అంతా తిరుగుతూ, ఆడుకుంటూ ,అన్నిటిని ముట్టుకునే అవకాశం ఉంది. కాబట్టి ఏ విద్యార్థి అయినా ఆ పిల్లర్లను ముట్టుకొనిన లేదా నెట్టిన ఉత్తగనే పడే అవకాశం ఉంది .అది చాలా ప్రమాదకరంగా ఉంది .కాబట్టి దానికి సంబంధించిన అధికారులు ఆ పనిని త్వరితగతిన చేపట్టాల్సిన అవసరము ఉంది.మరొక విషయం పాఠశాల ప్రాంగణం చుట్టూ ఉన్నటువంటి ప్రహరీ గోడ రెండు దిక్కుల పెద్ద మొత్తంలో కూలిపోయింది .కూలిపోయిన గోడ పైన తాత్కాలికంగా పాఠశాల సిబ్బంది ముళ్ళకంప వేసి పశువులు గిట్ల రాకుంట ఏర్పాటు చేశారు కానీ బయటి నుంచి పురుగు బూషి వచ్చే అవకాశం ఉంది . విద్యార్థిని విద్యార్థులు ఆడుకునే సమయంలో ప్రహరీ గోడ పైన వేసిన ముళ్ళ కంప గుచ్చుకునే అవకాశం ఉంది.పాఠశాల యొక్క ప్రాంగణము చాలా విశాలంగా ఉన్నప్పటికీ ఈశాన్య దిశలో ఒక రూము కట్టుటకు పిల్లర్ల గుంతలు తీయడం జరిగింది. దానిని శాస్త్రీయంగా నమ్మక పోయినప్పటికీ గ్రామ ప్రజలు ఈశాన్య దిశలో కట్టకూడదు అని అనుకొనుచున్నారు .పాఠశాల ఎంట్రన్స్ దగ్గర రెండు రూములు ప్రొవైడ్ చేసి వాటిని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మూత్రశాలలుగా ఉపయోగించుకుంటున్నారు ఆ రూములు పాఠశాల ప్రవేశము దగ్గర ఉన్నవి కాబట్టి ఇక్కడ ఉండకుంటే బాగుండు అని పేరెంట్స్ అనుకుంటున్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను వివరణ కోరగా ప్రవేశము దగ్గర రెండు పిల్లర్లు ఏదో గుద్దుకొని పగిలిపోవడం జరిగింది. పాఠశాల చుట్టూ ఉన్నటువంటి ప్రహరీ గోడ రెండు మూడు దిక్కుల వర్షాలకు కూలిపోవడం జరిగింది అది కాక పాఠశాల ఫస్ట్ ఫ్లోర్లో ఒక రూము కట్టడం అసంపూర్తిగా మిగిలిపోయింది వీటి అన్నిటిని కూడా సంబంధిత అధికారులకు రాతపూర్వకముగా తెలియజేశాము అన్నారు. పాఠశాల ప్రవేశ ద్వారము, చుట్టూ ఉన్న ప్రహరీ గోడ అతి ప్రమాదకరంగా పిల్లలకు సేఫ్టీ లేకుండా ఉన్నది కాబట్టి కన్స్రక్షన్ కు సంబంధించిన అధికారులు దానిని గ్రహించి త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుచున్నారు.

## సెర్ప్ ఆధ్వర్యంలో " సోలార్ ప్లాంట్ "ఏర్పాటుకు అధికారుల "స్థల పరిశీలన"

**గీసుగొండ ప్రభాతవార్త:**



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో "మహిళా సమైక్య "ద్వారా ఏర్పాటు చేయనున్న "సోలార్ ప్లాంట్" కోసం స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖిఅడిషనల్ డీఆర్‌డీవో రేణుక దేవిఖి నేతృత్వంలో చేపట్టారు. మండల రెవెన్యూ అధికారి రియాజుద్దీన్ గతంలో సోలార్ ప్లాంట్ కోసం కేటాయించిన 16 ఎకరాల భూమికి సంబంధించిన ఖిహద్దులనుఖి సర్వేయర్ భాస్కర్ స్థలంలో చూపించారు. భూమి అనుకూలత, విద్యుత్ సదుపాయాలు, నీటి లభ్యత వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. సోలార్ ప్లాంట్ ఫీజిబులిటీపై వరంగల్ రూరల్ ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన డీఈ దానయ్య, ఏడీఈ రవి, ఏఈ సంపత్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బృందం పరిశీలన చేపట్టింది. అలాగే టీజీ రెడ్ కో అమలు సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఇంజనీర్ నవీన్ కుమార్, డైనెర కంపెనీ సైట్ ఇంజనీర్ ముస్తఫా బృందం పాల్గొన్నారు. ఐబీ ఇరిగేషన్ శాఖ నుంచి ఏఈ సాయి రాజు కూడా హాజరయ్యారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ దాసు, మండల ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీవో రేణుక దేవి మాట్లాడుతూ, మహిళా సమైక్య ఆధ్వర్యంలో "ఒక మెగావాట్ సామర్థ్యం "గల ఖిసోలార్ యూనిట్ ఖిఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించామని తెలిపారు. అన్ని శాఖల సహకారంతో అవసరమైన నివేదికలను సిద్ధం చేసి స్టేట్ ఆఫీస్‌కు పంపించి, పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు. స్థల పరిశీలన అనంతరం సోలార్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యమేనని అధికారులు ఆశాభావం వ్యక్తం చేసినట్లు మండల "ఏపీఎం ఈశ్వర్ "తెలిపారు. సీసీలు సురేష్, నర్సయ్య, శ్రీలత, ఎంఎస్‌ఏ జయంతిక, ఆపరేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ గంగదేవిపల్లిలో" సైబర్ క్రైమ్‌పై "అవగాహన కార్యక్రమం

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ గంగదేవిపల్లి పాఠశాలను ఎస్ఐ కుమార్ ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి, అలాగే ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్‌లు, లింకులు, అనుమానాస్పద సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇవ్వవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలకు దూరంగా ఉండటమే భద్రమైన భవిష్యత్తుకు మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా విన్నారు.

## రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరకు ఫేస్ క్రీం విక్రయించిన రిలయన్స్

**వరంగల్ సిటీ డిసెంబర్ 19 ప్రభాతవార్త**



వరంగల్ పోచమ్మ మైదాన్ లోని రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జడల శ్యామ్ రిలయన్స్ స్మార్ట్ లో పాండ్స్ కు చెందిన మాయిశ్చరైజింగ్ క్రీంను కొనుగోలు చేశారు. ప్యాక్ పై ఎం ఆర్ పి 131 అని ఉండగా కస్టమర్ నుండి 141 వసూల్ చేసిన నేపథ్యంలో కస్టమర్ డబ్బులు చెల్లించిన రసీదుతో తమకు ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో తాము రిలయన్స్ స్మార్ట్ లో తనిఖీలు చేసి రిసీవ్ చేసుకున్న (రెండవ బిల్లు) రసీదును పరిశీలించి వాస్తవ నిర్ధారణ చేయడం జరిగింది. ఎం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లు స్పష్టం ఐన తరుణంలో లీగల్ మెట్రలజీ ప్యాకేజీ కమోడిటీ రూల్స్ 2011 ప్రకారం రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేసామని తెలిపారు.

## రాంపూర్ ఉపసర్పంచ్ "పులి సూరయ్య"కు ఘన సన్మానం

**గీసుగొండ ప్రభాతవార్త:**



గీసుకొండ మండలంలోని రాంపూర్ గ్రామంలో వార్డు మెంబర్‌గా ఎన్నికై ఉప సర్పంచ్‌గా నియమితులైన పులి సూరయ్యని గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ దంపతులు పోలెపాక సుమన్–పుష్ప ఆదివారం వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పులి సూరయ్య గతంలో గీసుగొండ గ్రామపంచాయతీలో రెండు మార్లు వార్డు సభ్యుడిగా సేవలందించారని గుర్తు చేశారు. ఐదేళ్ల క్రితం రాంపూర్ గ్రామపంచాయతీ ఏర్పడిన అనంతరం ఆయన సతీమణి లక్ష్మీ ్మ వార్డు సభ్యురాలిగా పనిచేశారని తెలిపారు. నేడు పులి సూరయ్య మళ్లీ వార్డు సభ్యుడిగా ఎన్నికై ఉపసర్పంచ్ బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకమని పేర్కొన్నారు. కూలిపనులు చేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి, పొదుపుతో నాలుగు ఎకరాల భూమిని సంపాదించుకున్న జీవన ప్రయాణం అనేక మందికి ఆదర్శమని సుమన్–పుష్ప దంపతులు ప్రశంసించారు. తన కుమారుడిని శ్రద్ధగా చదివించి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా స్థిరపరిచిన విధానం అభినందనీయమన్నారు. ఏ పని చేసినా పొదుపు అత్యంత అవసరమని, అదే జీవితానికి మలుపు అని సూరయ్య పలికిన మాటలు యువతకు మార్గదర్శకమని చెప్పారు. రాత్రి బడి ద్వారా చదువుకున్న నేపథ్యం తెలుసుకుని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పులి సూరయ్య మాట్లాడుతూ సర్పంచ్ "రడం భరత్" ఆధ్వర్యంలో గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు పూర్తి బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## కోణాయమాకులలో జూమ్మా ప్రార్ధనలో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్ !!

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుకొండ కోణాయామకుల గ్రామంలోని మసీద్ ఏ రుక్కయ్యలో శుక్రవారం నిర్వహించిన జూమ్మా ప్రార్ధనల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వజ్ర రాజు, ఉపసర్పంచ్ పీసాల రాజేశ్వర్ రావు, వార్డు సభ్యులు గ్రామ ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ శుభ సందర్భంగా గ్రామ ముస్లిం సోదరులు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ వజ్ర రాజు మాట్లాడుతూ, కోణాయామకుల కబురస్థాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ రహీం, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జనగామ వార్త

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

## - టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్

**జనగామ టౌన్, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి తరగతికో ఉపాధ్యాయుడిని నియమించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషిచేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జనగామ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహించిన సమావేశం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాసదస్సు రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు ఈనెల 28, 29 తేదీల్లో జనగామ జిల్లాకేంద్రంలో కామ్రేడ్ సయ్యద్ జియావుద్దీన్ ప్రాంగణం, కామ్రేడ్ రావెళ్ళ రాఘవయ్య వేదిక (మాంగళ్య ఫంక్షన్‌హాల్)లో జరగనున్నాయని, సంబంధిత గోడపత్రికలను, ఆహ్వానాలను విడుదల చేశారు. అనంతరం సమావేశంలో రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేస్తున్న టెట్ సమస్యపై కేంద్రం ఉదాసీనత సరికాదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి, తరగతికో ఉపాధ్యాయుడిని నియమించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, కానీ అందుకు బదులుగా ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏర్పాటు చేస్తున్న క్లాసులు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులను స్వేచ్ఛగా పాఠాలు చెప్పనివ్వండి. బోధనేతర పనులభారం నుండి విముక్తులను చేయండన్నారు. ఆన్లైన్ నివేదికలు పంపడానికి బోధనేతర సిబ్బందిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 45వేలమంది, దేశవ్యాప్తంగా 25లక్షల మందిపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్న టెట్‌పై సుప్రీంకోర్టు తీర్పువచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం అవుతున్నాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు కృష్ణ , కృష్ణ మూర్తి, నర్సయ్య, గుండె కనకయ్య, చిదురాల రమేష్, సుధాకర్, మోహన్ రావు, రవీందర్, నర్సయ్య కనకయ్య, రమేష్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో గెలుపు ర్యాలీ

**తరిగొప్పుల, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** స్థానిక ఎన్నికలు పూర్తయి ఎన్నికల కోడ్ ముగిసినందున తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థి



కావటి సుధాకర్ సర్పంచ్‌గా గెలుపొంది తన వార్డ్ సభ్యులతో కలిసి శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనను ఆశీర్వదించి, గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని, ఎల్లవేళలా ప్రజా సేవకే పాటు పడతానని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కాసాని గాలయ్య, నీల కనకరాజు, సూర్య నాయక్, చింతల ఎల్లయ్య, నీల సంపత్, బండి స్వప్న సాంబరాజు, భాషబోయిన శృతి సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఖిలాషాపూర్ ఉన్నతపాఠశాలలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

**రఘునాథపల్లి, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో 1970–71 ఎస్ఎస్‌సీ విద్యార్థులు పేర్వారం గంగాధర్, పెండ్లి మల్లారెడ్డిల సారథ్యంలో రూ.50వేల స్వంత ఖర్చులతో పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి




ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు 55 సంవత్సరాల అనంతరం కూడా తాము చదువుకున్న పాఠశాలను మరువకుండా విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించుటకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న పూర్వ విద్యార్థులబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బుంగాని ఉప్పలయ్య, పాపయ్య, రాములు, సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రహమాన్ బేగ్, సమ్మారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్యశిబిరం ప్రారంభించిన ఉపసర్పంచ్

**తరిగొప్పుల, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** దామెర దేవదానం కమలమ్మ 11వ జ్ఞాపకార్థ వార్షికోత్సవ సందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సికింద్రాబాద్ గ్రేస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో డాక్టర్ దామెర సమాధానం, విక్టర్ జేమ్స్, డేవిడ్, ఎమ్మానియేల్ సమక్షంలో ఉచిత కంటి వైద్యశిబిరంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరిగొప్పుల గ్రామ ఉపసర్పంచ్ చిలివేరు మహేందర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ శరీరంలో అన్ని అవయవాలలో నయనం ప్రధానమైనదని, ఉచితకంటి చూపు వైద్యపరీక్షలు నిర్వహించడం చాలా గొప్పవిషయం అని నిర్వాహకులను ప్రోత్సహించారు. అనంతరం పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజేష్, ప్రేమ్ కుమార్, టోనీ (విజయ్), సంఘ కాపరి ప్రభాకర్, లూక, ప్రవీణ్, దేవదానం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, పౌలు, లూక, ఉదయ్‌కుమార్, కరుణాకర్, విజయ్, దాను, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పందుగ కనుకయ్య, సిద్దిరాములు, కిరణ్, పోషయ్య, నేతుల సత్తయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఓడినా ప్రజాసేవలోనే కొనసాగుతా..

### - గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సహజం

### - ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు

### - కాంగ్రెస్ నాయకురాలు నీలం వనమాల ఐలేష్

**రఘునాథపల్లి, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** సర్పంచ్ ఎన్నికల్లో రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడినప్పటికీ ప్రజాసేవలోని కొనసాగుతానని, గెలుపు ఓటములు సహజమేనని కాంగ్రెస్ నాయకురాలు నీలం వనమాల అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొన్నేళ్లుగా పనిచేయడం జరిగిందని, ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ బాధపడడం లేదని, గెలుపు, ఓటములు సహజమేనని, ఓడించిన ప్రజలే మరోసారి గెలిపించడం జరుగుతుందని ధీమావ్యక్తం చేశారు. గెలుపు, ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికలు ముగిశాయని, ఇకపై ప్రజల సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గెలిచినవారు బాధ్యతాయుతంగా, ఓడిన వారు ధైర్యంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.



## రైతులు ఫర్టిలైజర్ బుకింగ్‌యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలి

**బచ్చన్నపేట, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** బచ్చన్నపేట మండలంలోని రైతులందరు ఫర్టిలైజర్స్‌ను, ముఖ్యంగా యూరియా కావలసిన రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ యాప్ ద్వారా వారికి కావలసిన యూరియాను బుకింగ్ చేసుకోవాలని తహసీల్దారు రామనుజచారి తెలిపారు. బచ్చన్నపేట మండలంలో శుక్రవారం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌కు సంబంధించి తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారిలు కలిసి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ మీద కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. తర్వాత బుకింగ్ ఐడి, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ ఓటిపి కొరకు మొబైల్ తో డీలర్‌ను సంప్రదించి యూరియాను పొందవలెనని తెలిపారు. ప్రతీఒక్క రైతు కూడా ఫర్టిలైజర్ బుకింగ్‌యాప్ ఇన్స్టాల్ చేసుకుని తప్పకుండా ఎరువులను పొందగలరని, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ఇన్స్టాల్ చేసుకునే క్రమంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే రైతులు వారిక్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, జిపిఓలు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికసంఘ గ్రామ కమిటీ ఎన్నిక

**రఘునాథపల్లి, డిసెంబరు 19 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కంచన్‌పల్లి నూతన భవన నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులు గొంగలరవి, చాగంటి కృష్ణ, కార్యదర్శి సామేలు, గొంగల ప్రణీత్, శ్రీను, స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మెర యాకయ్య, జిల్లా కార్యదర్శి పసుల ఏలియా, మండలప్రచార కార్యదర్శి కొంగరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






# బాలుర పాఠశాలలో వ్యాస రచన పోటీలు

నర్సంపేట,డిసెంబర్ 19,ప్రభాతవవార్త

నర్సంపేట పట్టణంలో వరంగల్ జిల్లా వినియోగదారుల సమాచారం కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట పట్టణంలోని బాలుర పాఠశాలలో మండలానికి సంబంధించిన ప్రతి పాఠశాల నుండి ఇద్దరు చొప్పున వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. వినియోగదారుల చట్టం యొక్క హక్కులు బాధ్యతలు మరియు సమస్యల పరిష్కార మార్గాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు పెట్టడం జరిగింది. మండల ఎంఈఓ కొర్ర సారయ్య మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ ప్రారంభించారు. సమాధాన పత్రాలు ఇచ్చి ప్రారంభించారు. గిరగాని సుదర్శన్ గౌడ్ మరియు నర్సంపేట మండల ఎంఈఓ కొర్ర




సారయ్యలు మాట్లాడుతూ వినియోగదాల్లో చట్టం గురించి విద్యార్థులు ఒక్కరు నేర్చుకుంటే వారి స్నేహితులు వారి తల్లిదండ్రులు బంధువులు మరియు వారికి పుట్టబోయే సంతానం కూడా తమ నిత్యజీవితంలో వస్తువులు కొనుడు అమ్ముడు జరిగేటప్పుడు మోసపోకుండా అవకతవకులు జరగకుండా జాగ్రత్తగా మంచి వినియోగదారుడుగా ఉండవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థులకు సంబంధించిన ఆయా స్కూలలోని హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు కూడా మరియు జిల్లా ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, జిల్లా ఎస్సీ ఎస్టీ కన్వీనర్ బోయిని వెంకటస్వామి, ఇతర మండలాలైన ఖానాపురం నుండి శ్రీదేవి ఎంఈఓ, మండల కన్వీనర్ కేసోజు లక్ష్మయ్య, నల్లబెల్లి నుండి ఎంఈఓ అనురాధ, చెన్నారావుపేట నుండి ఎంఈఓ సరళ ,జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లాలోని మిగతా మండలాల పోటీలు ఈనెల 23 లోపు నిర్వహిస్తారని గిరగాని సుదర్శన్ గౌడ్ తెలిపినారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అధికారులచే మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

## సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

నర్సంపేట,డిసెంబర్19,ప్రభాతవార్త

9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నికాయిట్ ఛాంపియన్ షిప్ -2025 మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయిల పోటీల్లో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల నర్సంపేట విద్యార్థి ఈ.పార్థు 9వజాతీయ స్థాయి టెన్నికాయట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.ఎస్.కుమారస్వామి తెలిపారు. ఈనెల 22-12-2025 నుండి 26-12-2025వరకు జరిగే 9వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ టెన్నికాయట్ పోటీలు కేరళ రాష్ట్రంలో జరుగుతున్నట్లు పిడి డి.నరసయ్య, జిఆర్-1, పీఈటి.ఎస్. నరేష్ తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, శ్రావణ్ కుమార్, శ్రీధర్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.




## నూతన సర్పంచ్‌లను అభినందించిన పెద్ది

ఖానాపురం,డిసెంబర్ 19,ప్రభాతవార్త

పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్‌లను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శాలువతో సన్మానించి వారిని అభినందించారు. మండల కేంద్రంలో 15 సంవత్సరాల కోరిక నేరవేర్చిన దాసరి రమేష్‌ను పార్టీ ముఖ్య కార్యకర్తలను పొగడ్తాలతో ముంచేత్తారు. మండలంలో ముఖ్య గ్రామపంచాయితీలను కైవసం చేసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఓడిపోయిన అభ్యర్థులను ఎలాంటి దిగులు చెందందని అండగా నేను ఉంటానని హామీ ఇచ్చారు. మనుబోతులగడ్డ సర్పంచ్ ఆంబోతు శ్రీలత అశోక్, ఆయుధ్యనగర్ సర్పంచ్ పూస విమల, కొడ్తిమాట్ తండ సర్పంచ్ లకవత్ వసంత ప్రవీణ్, మంగళవారిపేట సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వర్‌రావు సర్పంచ్‌లను పెద్ది సుదర్శన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా ధైర్యంగా అభివృద్ది చేసే నాయకులకు పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ నిర్మూలనపై ప్రతిజ్ఞ

నర్సంపేట,డిసెంబర్ 19,ప్రభాతవార్త




నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో క్యాన్సర్ నిర్మూలన పై కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞను చేయించారు. తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ అకాడమీ మరియు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ యొక్క సమన్వయంతో శుక్రవారం దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా ప్రేరేపించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మారుతున్న జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పొగాకు, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని, క్యాన్సర్ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. అనంతరం క్యాన్సర్ నిర్మూలనపై ప్రతిజ్ఞను అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ పిల్లలతో విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ కోఆర్డినేటర్ ఎంఎంకె రహీముద్దీన్, అధ్యాపక బృందం, విద్యార్థులు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 36వ రోజు మహా అన్న ప్రసాద వితరణ

నర్సంపేట,డిసెంబర్ 19,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం లో 36వ మహా అన్నదాన ప్రసాద వితరణలో ఆలయ ప్రధాన అర్చకులు దేవిష్ మిశ్రా బృందంచే అయ్యప్ప పంచలోహ విగ్రహానికి అభిషేకాలు పూజలు నిర్వహించగా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లె నివాసితులు మోదుగుల శేషగిరిరావు శేషా రత్నమ్మ దంపతుల కుమారుడు మెడికల్ ఫార్మసీలో ఉద్యోగ నిమిత్తం కెన్యా దేశం నివాసితులుగా నరేష్ భవ్య కుటుంబ బంధుమిత్రులతో అభిషేకం, అన్నా ప్రసాద వితరణ చేయగా మహా అన్న ప్రసాద బాధ్యులు గణపురం సరళ సురేష్ మహేష్ దివ్య సహజ చైర్మన్ తోట్ల వెంకటేశ్వర్లు రేణుక వెంకన్న మంగళారపేట మార్త మణెమ్మ రాజేందర్ పిట్టలు అక్షత్ సాయి జన్మదిన సందర్భంగా, దేవరశెట్టి సంధ్యారాణి రామారావు, మంచు కంటే శరణ్య కృష్ణ దిడ్డి సరిత రాజ్ కుమార్, పర్వతగిరి మండల నివాసితులు దుండు త్రివేణి రంజిత్ భద్రకాళి కుమార్ శ్రీ భద్రకాళి అన్నపూర్ణ అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్, శ్రీరాం కిరణ్ శ్రీరాముల కార్తీక్, సైఫా రవి, మల్యాల రాజు, దేశీ రాము శ్రీరాముల కార్తీక్ బాదం విజయ్, బండారుపల్లి చెంచారావు కళ్యాణి తదితర మాలధార స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# గిరిజన గురుకులంలో విద్యార్థుల కొట్లాట

**-తొమ్మిదవ తరగతి విద్యార్థిని చితకబాదిన ఇంటర్ విద్యార్థి**

నర్సంపేట,డిసెంబర్ 19,ప్రభాతవార్త

పట్టణంలోని గిరిజన గురుకుల విద్యాలయంలో గురువారం అర్ధరాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని కొట్లాటకు దారి తీసింది. హాస్టల్లో గొడలకు మొలలు కొట్టడం వల్ల తమకు అసౌకర్యం కలుగుతుందని విద్యార్థుల మధ్య వాగ్వివాదం జరిగింది. దింతో ఇంటర్ విద్యార్థులు 9వ తరగతి విద్యార్థులను చితకబాదారు. 9వ తరగతి విద్యార్థి దీపక్‌కు బలమైన గాయాలు తగలడంతో ఆకస్మారక స్థితిలోకి వెళ్లారు. తోటి విద్యార్థులు ఆయనను పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆ విద్యార్థికి వైద్య



పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రాణాపాయం లేదని నిర్ధారించారు. ఇదిలా ఉండగా రాత్రిపూట విద్యార్థుల యోగక్షేమాలు చూసేందుకు ఉపాధ్యాయులు డ్యూటీ చేయాల్సి ఉండగా ఎవరూ డ్యూటీలో లేకపోవడం వలనే విద్యార్థుల మధ్య కొట్లాట జరిగినట్లు తెలుస్తుంది. శుక్రవారం ఉదయం డిటిడబ్ల్యూఓ సౌజన్య స్థానిక పోలీసులతో గురుకులానికి చేరుకొని విచారణ చేపట్టారు.

-ఘటనపై విచారణ చేపట్టాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులు ఒకరిపైఒకరు దాడి చేసుకుంటుంటే ఉపాధ్యాయులు ప్రేక్షకపాత్ర వహించడం సరికాదని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బోట్ల నరేష్, చుక్క ప్రశాంత్, ప్రణయ్‌దీప్ మాదిగ, కొమ్ముక రవి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడపై కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**బిఆర్ఎస్ బాటలోనే**

**కాంగ్రెస్ ప్రభుత్వం**

**మణుగూరు పీకే ఓసీపీని**

**సింగరేణికి కేటాయించాలి**




భూపాలపల్లి,డిసెంబర్19, ప్రభాతవార్త

సింగరేణి మనుగడపై కుట్రలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపుతుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలోని బిఎంఎస్ బ్రాంచీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో కుట్ర పూరిత నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మణుగూరులోనఇ పీకే ఓసీపీ 02 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కాకుండా జెన్‌కోను ముందుకు పెట్టి ప్రవేట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో తాడిచర్ల బొగ్గు బ్లాక్‌ను ప్రవేట్ కాంట్రాక్టర్‌కు అప్పగించటం వలన సింగరేణికి ఎంతో నష్టం జరిగిందని, ఈ విషయంను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మూడు మాసాల క్రితం తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సీఎం స్వయంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సింగరేణి సంస్థ బొగ్గు బ్లాక్ వేలంలో పాల్గొనకపోతే సింగరేణి సంస్థకు మనుగడకఉ ప్రమాదం ఉందని హెచ్చరించటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలం పాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలం పాటల్లో పాలోనగనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించిందన్నారు. అదే సమయంలో ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఎంఓఏఐ, సింగరేణి యాజమాన్యంతో నిర్వహించిన సమావేశంలో వేలం పాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే లాభాసాటిగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసి నేడు తిరిగి ప్రవేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయం తీసుకోవటం పట్ల బీఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సింగరేణి పరిరక్షణ పేరుతో ఏఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు ఇప్పుడు ఐక్య పోరాటాలు అంటూ కొత్త నాటాకాలకు తెరతీస్తున్నాయని ఆరోపించారు. మణుగూరు ఓసీపీని సింగరేణికి వేలం ద్వారా కేటాయించాలని, జెన్‌కో పేరుతో ప్రవేటీకరణకు దారితీసే నిర్ణయాలను రద్దు చేయాలని, ప్రవేటీకరణకు ఇస్తే బీఎంఎస్ వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతుందని అప్పాని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్, నాయకులు బత్తుల స్వామి, పాంద్రాల మల్లయ్య, పని రమేష్, కడారి శంకర్, నారాయణ, శీలం రాజు, భాస్కర్, సారా శ్రీనివాస్, మలోతు రాజు, దేవర సమ్మయ్య, భూక్యా మోహన్, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు శ్రీ లక్ష్మినర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో శనివారం శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించటం జరుగుతుందని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ లక్ష్మి నర్సింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్సవ విగ్రహాలతో పట్టణంలోని పురవీధులలో ఊరేగించిన అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంకు రాష్ట్ర దేవాదాయ, ఐటీ శాఖల మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు హాజరు అవుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, ఏజంట్ మాటూరి రవీందర్, సివిల్ ఏజీఎం రవికుమార్, క్వాలిటి మేనేజర్ కృష్ణప్రసాద్, అధికార ప్రతినిధి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో అర్థ శతకం చేసిన గుమ్మడి ప్రదీప్

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గుమ్మడి ప్రదీప్ 50 ఓసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు వివరాల్లోకి వెళితే భూపాలపల్లి జిల్లా వంద పడకల ప్రధాన ఆస్పత్రిలో ఓ గర్భిణీ స్త్రీకి అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడింది విషయం తెలుసుకున్న ప్రదీప్ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడమే కాకుండా రక్తదానం చేయడంలో అర్థ శతకం దాటినందుకు జిల్లాలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ప్రదీప్ ను అభినందించారు.

## జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్ డి ఎం ఏ ) మార్గదర్శకాల ప్రకారం కలెక్టర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్

ప్రభాతవార్త సుబేదారి:

జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) మార్గదర్శకాల ప్రకారం, వరదల సమయంలో సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య భాగస్వామ్య సమన్వయం, సంసిద్ధత మరియు ప్రతిస్పందనలను అంచనా వేయడంలో భాగముగా హనుమకొండ మండలములోని సమ్మయ్యనగర్ లో తేదీ: 22122025 రోజున వరదల సమయములో అప్రమత్తత పై జిల్లా స్థాయిలో ˇమాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్)ˇ నిర్వహించబడతుందని, హనుమకొండ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు

## కాజీపేట రహమత్ నగర్‌లో క్రిస్మస్ వేడుకలు

కాజిపేట్ డిసెంబర్19(ప్రభాతవార్త)



కాజీపేట రహమత్ నగర్‌లోని బి.ఎల్.ఎం బాప్టిస్ట్ చర్చిలో కాజీపేట మండల ప్రేయర్ పోస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ, ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి అల్లుడు, విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు రెడ్డి క్రిస్మస్ పండుగ, శాంతి, సోదరభావం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో పరస్పగౌరవం, ఐక్యత, పెంపొందించుకోవాల్సి న అవసరం ఉందని ఆయన అన్నారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్, జక్కుల. రవీందర్, డాక్టర్ సెల్ చైర్మన్, శ్రవణ్, క్రిస్టియన్ మత పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దుస్సా జనార్దన్ కు మహిళ న్యాయవాదుల మద్దతు

హన్మకొండ బ్యూరో. డిసెంబర్ 19:




రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న దుస్సా జనార్దన్ ప్రచారం లో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల మహిళల న్యాయవాదుల తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మహిళ న్యాయవాదులు నిత్యం వృత్తి లో ఎదురయ్యే సదుపాయలు, వసతుల తదితర సమస్యల పరిష్కారం కోసం పలు హామీలు తెలిపారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహిళ న్యాయవాదులను కోరారు. అనంతరం మహిళ న్యాయవాదులకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళ న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## బయ్యారంలో జెండాల దహనం.. వెనుక కుట్రనా?



(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. ఈ వ్యవహారంపై గ్రామంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలీసు విచారణే కీలకం:**

జెండాల దహనానికి బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఆకతాయిల పని కావచ్చన్న కోణంతో పాటు, ఉద్దేశ్యపూర్వకంగా చేసిన చర్య అయ్యుండవచ్చన్న అనుమానాలను కూడా కొట్టిపారేయలేమని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం మాత్రమే ఘటన వెనుక ఉన్న అసలు నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని స్థానికులు

## వైకుంఠ ఏకాదశి నిర్వహణకు విరాళం

భూపాలపల్లి, డిసెంబర్19, ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని కార్యక్రమ నిర్వహణ కోసం భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్‌గౌడ్ రూ.5116 విరాళంను ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతికి అందజేశారు. తన కుమార్తె లాస్యగౌడ్ అమెరికాలో జరిగిన మారథాన్‌లో పాల్గొని విజయం సాధించిన సందర్భంగా విరాళం అందజేసినట్లు తెలిపారు.

## మద్యానికి బానిసై యువకుడు మృతి

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:



దేవాదుల కాలువలోకి దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గొల్ల బుద్ధారం గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్ల బుద్ధారం గ్రామానికి చెందిన సలేంద్ర శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె కుమారుడు సలేంద్ర స్రుకేష్ ఇంట్లో జరిగిన వాగ్వాదం అనంతరం ఇంకోసారి ఇంటికి రాను అంటూ బయటకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో దేవాదుల కాలువలు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ఇది ఆత్మహత్యగా నిర్ధారణ అయిందని, మద్యానికి బానిసై ఇలా చేశాడని గ్రామస్తులు తెలపడంతో మృతి మరణం పై కంప్లైంట్ తో పాటు కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానాలు లేవని వారు స్పష్టం చేశారు. ఈ కేసు విషయంలో అన్ని కోణాలలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

# ఎరువుల కోసం మొబైల్ బుకింగ్ ఆప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి రాజు**

**బయ్యారం, డిసెంబర్19, ప్రభాతవార్త:**

రైతులు ఎరువుల కోసం మొబైల్ బుకింగ్ ఆప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేధికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల వంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు రైతులకు సమయానికి యూరియా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి యూరియా మొబైల్ బుకింగ్ ఆప్ ప్రారంభించనుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా యూరియాను బుకింగ్ చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్‌బుక్ లింక్ అయిన



మొబైల్‌కు ఓటిపి వస్తుందని ఓటిపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుందన్నారు. దీంతో అవకతవకలకు తావుండదన్నారు. బుక్ చేసుకున్న యూరియాను 24గంటల్లోగా తీసుకెళ్లాలని ఏదైనా కారణాలతో తీసుకోకపోతే మరల బుక్ చేసుకొని తీసుకెళ్లవచ్చన్నారు. భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుందన్నారు. రైతులు పట్టాపాస్ బుక్ లేని రైతులు సంబంధిత ఏఈవోను సంప్రదించడం ద్వారా కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడుతుందన్నారు. రైతులు తమ పంట నమోదును ఇందులో నమోదు చేసుకోవచ్చని అట్టి సమాచారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయంలో ఉపయోగపడుతుందని జాగ్రత్తగా నమోదు చేసుకోవాలన్నారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15రోజుల వ్యవదిలో విడుతల వారిగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుందని దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడంతో పాటు అక్రమ నిల్వలు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందన్నారు. మండల రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకుల దాడులు హేయమైన చర్య

**బయ్యారం, డిసెంబర్19, ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ కార్యాలయాలపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తుండడం పట్ల భారతీయ జనతా పార్టీ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులు అందరు ఖండించాలని కోరారు. ఉపాధిహామి పథకానికి ఉన్న మహాత్మగాంధీ పేరును గాంధీజి కలలు గన్న రామరాజ్యం కోసమే బిల్లు పేరును మార్చడం జరిగిందని ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

## ఆన్‌లైన్ ద్వారా యూరియాను బుకింగ్ చేసుకోవాలి

**-ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్19, ప్రభాతవార్త:**



రైతులు యూరియా విక్రయం కోసం ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకోని కొనుగోలు చేయాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం స్థానిక గాంధీపురంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20నుండి పంటకు కావాల్సిన యూరియా బస్తాలు తీసుకోవాలంటే తప్పనిసరిగా ఫెర్టిలైజర్ బుకింగ్ ఆప్‌లో బుకింగ్ చేసుకోవాలన్నారు. రైతులు పంట నమోదులో నమోదు చేసిన నెంబర్‌తో ఓటిపి ద్వారా లాగిన్ కావాలని లాగిన్ తర్వాత భూమి వివరాలు, పంటల వివరాలు నమోదు చేయాలని పంట వివరాల ఆధారంగా నిర్ణీత బస్తాల యూరియా సంఖ్యను ఆప్‌లో ముందుగా బుక్ చేసుకోవాలన్నారు. ఆప్‌లు జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉన్న యూరియా బస్తాల సంఖ్య రైతుకి చూపిస్తుందని రైతు జిల్లాలో తనకు అందుబాటులో ఉన్న ఏ షాపులో ఆయినా యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చున్నారు. బుక్ చేసుకున్న 24గంటల లోపల బస్తాలు తీసుకోవాలని తీసుకొని యెడల మరల బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. రెండో దఫా బస్తాలు తీసుకోవడానికి కనీసం 15రోజుల వ్యవధి తర్వాత మాత్రమే బుక్ చేసుకోవాలన్నారు. ఆప్ వినియోగంలో ఏమైనా సమస్య ఉన్నట్లైతే సంబందిత వ్యవసాయ అధికారిని, వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## పారిక బలరాంనాయక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిభిరం

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్19, ప్రభాతవార్త:**

పొరిక బలరాంనాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఈ నెల 21న మహబూబాబాద్‌లోని యశోదగార్డెన్‌లో జరిగే ఉచిత వైద్య మెగా శిభిరం నిర్వహించనున్నట్లు మాజీ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొరిక సాయిశంకర్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్ చెకప్, గుండె పరీక్షలు, కంటి పరీక్షలు, ఎముకలు, ఉదర సంబందిత వ్యాదులు, క్యాన్సర్ పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు సంబందిత వ్యాదులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిభిరం నిర్వహిస్తామని నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పెన్షనర్ల నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్19, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఈ నెల 24న చేపట్టనున్న పెన్షనర్ల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రేవా జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి కిషన్‌నాయక్‌లు కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర పెన్షనర్ల జెఎసి పిలుపులో భాగంగా పదవీవిరమణ పొందిన ఉద్యోగ, ఉపాద్యాయులకు నేటికి 21మాసాలు గడిచిన బకాయిలు రాకపోవడం వలన చేపట్టిన నిరాహార దీక్షను విజయవంతం చేయాలన్నారు. రావాల్సిన బకాయిల కోసం అధికార ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించామని నిరసనలు, ధర్నాలు చేపట్టిన వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేదన్నారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరాహార దీక్షను అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. యోగేశ్వరరావు, చంద్రమౌళి, సుంకరి వెంకటేశ్వర్లు, పద్మ, దర్గయ్య, ఏసురత్నం, పద్మావతి, ఉమాదేవి, మైసయ్య, విజయకుమార్, గోవర్ధన్, నిరంజన్‌రెడ్డి, రమేష్‌బాబు, శ్రీనివాసస్వామి, బిక్షం, రవీందర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుల వర్ధంతి

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్19, ప్రభాతవార్త:**

విప్లవోద్యమానికి ప్రాణం పోసిన వీరులు రామ్ ప్రసాద్ బిస్మిల్, ఆశ్ఫాఖుల్లాఖాన్ అని నేతాజి సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. శుక్రవారం వారి 98వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నెహ్రూసెంటర్‌లో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ దేశ సంపదను బ్రిటిష్ పాలకులు తమ దేశానికి అక్రమంగా తరలిస్తున్నారనే విషయం తెలుసుకున్న విప్లవ వీరులు అశ్ఫాఖుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర్ ఆజాద్, భగవతి చరణ్ వోహ్రా లతో కలసి కాకోరి వద్ద రైలును ఆపి ప్రభుత్వ ఖాజానాను స్వాదీనం చేసుకున్నారు. ఆ సంపదను విప్లవోద్యమానికి, పేదప్రజల సంక్షేమానికి వినియోగించారు. షేక్ యూసుఫ్, గంగాధర్‌గౌడ్, సామ శ్రీనివాస్, ఇస్మాయిల్, ఇమ్రాన్, ఫజల్, ఇమామ్, ప్రతినాథ్, ఇబ్రహీం, శంశు, అలీంపాషా, రమేష్, సలీం, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామి పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు

**బయ్యారం, డిసెంబర్19, ప్రభాతవార్త:**



పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు భరోసాగా నిలిచిన ఉపాధి హామి పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామి పథకంలో నుండి మహాత్మగాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. గాంధీ పేరు ఈ పథకానికి గౌరవం, గుర్తింపు అని దాన్ని తొలగించాలనే ప్రయత్నాలు సహించబోమని స్పష్టం చేశారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎస్పి శబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పి శబరీష్ సూచించారు. శుక్రవారం సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదని గుర్తించాలన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌లను, వెబ్‌సైట్‌లను రూపొందించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని అనుమానాస్పద కాల్స్, లింక్‌లు ఎదరైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు సమాచారం ఇచ్చి సైబర్‌క్రైమ్ వెబ్‌సైట్‌లో పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, గంద్రాతి మోహన్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## పడిపూజకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం

*నరసింహుల పేట డిసెంబర్ 19 ప్రభాత వార్త*



మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25న మండల కేంద్రంలో నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రామచంద్రనాయక్ అయ్యప్ప కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గురుస్వామి మొగలగాని యాదగిరి రేఖ అనిల్ గౌని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో రాణించాలి....

### టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

*ప్రభాతవార్త సుబేదారి:*

జిల్లా క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని హనుమకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సురేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. టెన్నిస్ క్రీడ ఆడడం వల్ల ఫిట్నెస్, చురుకుదనం పెరగడం పాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. జిల్లాలో టెన్ టెన్నిస్ క్రీడా అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు హనుమకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే అండర్ 14, 19 పాఠశాలల రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో జిల్లా రాణించి వరంగల్ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. జిల్లాలో టెన్నిస్ క్రీడ అభివృద్ధి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్నిస్ క్రీడ ప్రవేశపెడితే అసోసియేషన్ నుంచి బ్యాట్స్, బాల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అండర్ 19 ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీధర్, హనుమకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కుంజు బిహారి, మల్లారెడ్డి, కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్, వినీల్, ఫిజికల్ డైరెక్టర్లు సుధాకర్, సుభాష్, మల్లయ్య, అలేఖ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని

### సోనియాగాంధీ, ఖర్గేలకు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆర్బీఐ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫొటో ముద్రించాలని శుక్రవారం పార్లమెంట్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యురాలు, కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియా



గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే లను కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ ఈ న్యాయమైన డిమాండ్‌కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ ఆంశంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారన్నారు.కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించకపోవడం అంటే రాజ్యాంగాన్ని విస్మరించినట్టేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కంత వేణు, సలహాదారులు తైకొండ శ్రీనివాస్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పురోగాభివృద్ధిని సాధించాలి

### -ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్

*పర్వతగిరి, డిసెంబర్19, ప్రభాతవార్త*

మహిళలు ఆర్థిక పురోగతిని సాధించుట కొరకై ప్రోత్సాహకరమైనటువంటి రంగాలలో భాగస్వామిలై ఆర్థిక అభివృద్ధిని సాధించుకోవాలని బీ.సీ.ఐ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు.పర్వతగిరి మండల కేంద్రంలోని మారి స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి.యు మేనేజర్ హిమా వర్షిని ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసినటువంటి మహిళ సాధికారిత అంశంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ... మహిళలు కుటుంబ వ్యవహారంలో,వ్యవసాయ రంగంలో ప్రాతినిత్యం వహిస్తూ అదనపు ఆదాయం సమకూర్చోవడం కొరకై బయో ఇన్పుట్ సెంటర్లో సేంద్రియ ఉత్పత్తులను తయారు చేసుకొని రసాయనిక ఎరువుల, పురుగు మందులను తగ్గించే దిశగా ప్రయత్నం కొనసాగించే విధంగా తన క్షేత్రాలలో సేంద్రియ ఎరువులను వాడి బిసిఐ రైతులకు ఎరువులు వినియోగతను చాటి చెప్పాలని అన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం వ్యవసాయ రంగంలో వ్యవసాయ రంగంలో అనునిత్యం వ్యవహరించేది కేవలం మహిళ పాత్ర గననీయమైనదని కావున వ్యవసాయ సాగులో వాడుతున్నటువంటి రసాయన ఎరువుల పురుగు మందుల వాడడం వల్ల భూమిలో ఉన్నటువంటి సారం పూర్తిస్థాయిగా నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ బయో ఇన్పుట్ సెంటర్లను ద్వారా తయారు చేసినటువంటి ఎరువులను వినియోగించుకొని వ్యవసాయ నూతన విధానాలను అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్.ఆఫీసర్ అక్కల రమేష్ క్షేత్ర సిబ్బంది సుజాత, మోనిక ,స్కైలాబ్,వెంకన్న మరియు వివిధ గ్రామాల బయో ఇన్పుట్ సెంటర్ నిర్వాహకులు 60 మంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

### -అక్రమ రవాణా చేయడం సరికాదు

### -బాలల హక్కుపై అవగాహన

*దుగ్గొండి,డిసెంబర్ 19,ప్రభాతవార్త*

వయస్సు నిండని చిన్న పిల్లలకు వివాహాలు జరిపితే అనారోగ్యానికి గురి అవుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి అన్నారు.మండలంలోని మల్లంపల్లి హైస్కూల్లో మోహాయుక్త భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులపై అవగాహన కల్పించారు.చిన్నపిల్లలను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.చిన్న పిల్లలు ఆపదలో ఉన్నప్పుడు 1098 ఉపయోగించుకోవాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.సుకన్య సమృద్ధి పథకం బిసి ఉపకారవేతనం,బెటి భచావో బేటి పడావో పథకంపై 181,100,1930 వివరించారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ నిర్మల,సుధాకర్,రావుల దేవేందర్,కృపాల్,రాజేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

*నర్సింహులపేట,డిసెంబర్19 ప్రభాతవార్త*

నియోజకవర్గం ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు శుక్రవారం మండలంలోని రూప్లతండాకు చెందిన గూగులోత్ చంద్రు మృతి చెందగా వారి



కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం కొమ్ములవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుప్పాల రవీందర్ సర్పంచ్ గా గెలుపొందగా మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ను రవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల రవీందర్,ఉప సర్పంచ్ దోనికేనా రామ్మూర్తిని శాలువ కప్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేసి మంచి ప్రజా ప్రభుత్వంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం మల్లయ్య, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,యూత్ అధ్యక్షుడు మైదం ఉపేందర్ ఉన్నారు.

## అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తా

### మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

*నరసింహుల పేట డిసెంబర్ 19 ప్రభాతవార్త*

అధికారులు ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అండగా ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం కొనసాగిస్తానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



అన్నారు. శుక్రవారం మండలంలోని పడిమడుగుడం గ్రామపంచాయతీ శివారు గాం తండ తండా సర్పంచ్ వినోద గెలుపొందడంతో స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయకుని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నిరంతరం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఇచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయ భూక్య సునీత స్వామి లఘుపతి లచ్చు నరేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన వార్డు మెంబర్

గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని హరిచంద్రుతండా గ్రామపంచాయతీ నాలుగో వార్డ్



సభ్యుడు కొర్ర దంజ్య బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో పార్టీలో చేరిన ధంజ్యాను ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మద్దతుతో దంజ్య వార్డు సభ్యుడుగా గెలిచి బిఆర్ఎస్ లో చేరినట్లు సర్పంచ్ బోడ సుమిత్ర వీరన్న తెలిపారు.

## యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

గూడూరు/ గంగారం, డిసెంబర్ 19, ప్రభాతవా

రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా అందచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభిస్తున్నట్లు గూడూరు, గంగారం మండల వ్యవసాయ అధికారులు అబ్దుల్ మాలిక్, వేణు యాదవ్ తెలిపారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారని, యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుందని, దాని ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేస్తారని దీనివల్ల అవకతవకలకు తావుండదని అన్నారు. రైతులు తమకు అందుబాటులో ఎరువుల డీలర్స్ ను ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంటుందని, బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలని, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చని, భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుందని అన్నారు.రైతులు తమ పంట నమోదు కూడా ఈ యాప్ లో పొందుపరుచుకొనే అవకాశం ఉందని తెలిపారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుందని, దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడం జరుగుతుందని, రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరారు.

## ఎన్ఎస్ఎస్ అడ్వయిజర్ కమిటీ సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :

జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ కేయూ అడ్వయిజర్ కమిటీ సమావేశం పరిపాలన విభాగం కమిటీ హాలులో కేయూ వీసీ, ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 సంవత్సరంలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు 2024-25 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమంలో వివరాలు వాటి బడ్జెట్, జమ ఖర్చుల గురించి వివరించారు. అదేవిధంగా 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపు, వివిధ కార్యనరకమాలను నిర్వహణ ప్రతిపాదనలు అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఆమోదించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ స్టేట్ ఎన్ఎస్ఎస్ కార్యాలయం ఎస్ఓ జి.నరిసంహులుగౌడ్, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ టి.మనోహర్, కమిటీసభ్యులు, ఈసీ మెంబర్స్ ఇవి శ్రీనివాస్, రెడ్‌క్రాస్ ఇండియన్ రెడ్‌క్రాస్ మెంబర్, పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బి.చంద్రమౌళి, కవిత మెమోరియల్ కళాశాల ప్రిన్సిపాల్ కెవి.రమణారావు, వివేకవర్ధిని ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాస్, ప్రొ.ఐలయ్య, ఎం.డి హబీబ్, డా.ఆర్.ప్రవీణ్‌కుమార్, అట్లరాజు, ఎన్ఎస్ఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## కేయూ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ ప్రారంభించిన వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :

కేయూ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్‌ను శుక్రవారం కేయూ మైదానంలో వీసీ ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ మీట్‌లో క్రీడాకారులు యూనివర్సిటీ పరిధిలోగల మూడు జిల్లాలలోని



36కళాశాలల నుంచి 210మంది విద్యార్థినిలు, 250మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. శుక్రవారం నిర్వహించిన పోటీల్లో 1500మీటర్స్, 400మీటర్స్, 4/400మీటర్స్ రిలే 100మీటర్స్, డిస్కస్‌త్రో, షార్ట్‌పుట్, హైజంప్ పోటీలు నిర్వహించారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, గౌరవ అతిథులుగా సెక్రటరీ ప్రొ.వై.వెంకయ్య, యూనివర్శిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.టి.మనోహర్, పీజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.ఈసం నారాయణ, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొ.ఎన్.ఇస్తారి, డాక్టర్.సోమన్న, డాక్టర్ కె.సునీల్‌రెడ్డి పాల్గొన్నారు. పోటీలకు డా.ఎస్.కుమారస్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పోటీలు రెండురోజుల పాటు జరగనున్నాయని తెలిపారు.

## కేయూ బీటెక్ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 19 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని బీటెక్ మూడవ, ఐదవ, ఏడవ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్‌కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 22న జరగవలసిన ఈ పరీక్షలను ఫిబ్రవరి 29కి వాయిదా వేశామని, మిగతా విషయాలు కేయూ వెబ్సైట్‌లో చూడగలరని వారు తెలిపారు.

## రక్తదానం చేసి ఒకరి ప్రాణాన్ని కాపాడండి.

### ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయ

ప్రభాతవార్త సుబేదారి:

రక్త దానం చేయండి ఒకరి ప్రాణాన్ని కాపాడండి అని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ హనుమకొండలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యధికంగా రక్తాన్ని ఇవ్వాలని, విద్యార్థులు ఇలాంటి రక్తదాన శిబిరంలో పాల్గొని సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలాలని, దీనిపట్ల సమాజంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో, ప్రత్యేక ఆహ్వానితులుగా రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వరంగల్, ఏ.గోపాల్ మరియు కళాశాల ప్రిన్సిపల్ కే. శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రాజ్ కుమార్, అధ్యాపకులు సాంబశివయ్య అరుణ్ ప్రభాత్, వివేక్, రాజేష్, వేణు, భవాని సాగర్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్,రెడ్డి క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.







## విద్యార్థులకు రీడింగ్ మెటీరియల్ అందజేత

గూడూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని మట్టేవాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన న్యాయవాది వాసం ఆనంద్ కుమార్



రీడింగ్ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు అందజేసి ఆయన మాట్లాడారు. టెన్త్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం రీడింగ్ మెటీరియల్ అందజేయడం జరుగుతుందని, వీటి సాయంతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్య ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని, గ్రామంలో ఉన్న ఈ పాఠశాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సారంగపాణి, వాసం వీరస్వామి, ఉపాధ్యాయులు పేనక శ్యామల, శ్రీకాంత్, పూల్ సింగ్ , వెంకన్న, శ్రీరాములు, రవి , యూత్ సభ్యులు సోలం ప్రవీణ్, ఈసం మహేష్, ఎట్టి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఇరుముడి పూజ

గూడూరు డిసెంబర్ 19 ప్రభాతవా

మండలంలోని బ్రాహ్మణపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప దీక్ష స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కన్నె స్వాములతో సహా పలువురు అయ్యప్ప స్వాములు మండల దీక్ష అనంతరం శబరి యాత్ర చేపడుతున్న క్రమంలో ఈ ఇరుముడి పూజ నిర్వహించారు. కేసముద్రం శ్రీధర్మ శాస్త అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి విష్ణు నారాయణ పొట్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం సందర్భంగా దేవాలయ ప్రాంగణం శబ్దమంత్రోచ్చారణలు, భజనలు, అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది. ఇరుముడి పూజ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. అనంతరం తీర్థప్రసాద్వితరణ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గురుస్వామి దోసపాటి శ్రీనివాస్ తో పాటు స్వాములు హంసావాత్ శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, బొల్లికొండ శ్రీనివాస్, వాంకుడోత్ చందులాల్, పానుగంటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్‌యాప్ వినియోగంపై సమీక్ష

**- మండలస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



యూరియా బుకింగ్‌యాప్ వినియోగం గురించి ప్రతీమండలంలో మండలస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో యూరియా బుకింగ్ యాప్‌పైన తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలస్థాయి సమావేశాలకు తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి తప్పనిసరిగా హాజరై సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీ యూరియా విక్రయకేంద్రానికి ఒక వ్యవసాయశాఖ అధికారిని ట్యాగ్ చేయాలని, యాప్ ప్రారంభదశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, రైతుల సందేహాలు డీలర్ల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఏఈఓలకు ప్రత్యేకంగా ఆదేశిస్తూ గ్రామస్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని రైతులు యాప్‌ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ యూరియా బుకింగ్‌యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని, రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈజీఎస్ ద్వారా చెల్లింపులకు సంబంధించి గ్రౌండింగ్ అయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు (బేస్మెంట్ స్థాయిలో 40రోజులు మరియు రూఫ్ లెవెల్ స్థాయిలో 50రోజులు) ఈజీఎస్ చెల్లింపులకోసం మంజూరు పొందాలని పరిపాలన అనుమతులు తీసుకున్న తర్వాత వాటికి మస్టర్లు రూపొందించి 90రోజులకు గాను ఈజీఎస్ చెల్లింపులు ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ప్రారంభంకాని ఇందిరమ్మ ఇళ్లను మళ్లీ పరిశీలించాలన్నారు. అర్హతగల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే ఇసుక కూపన్లు జారీ చేయాలన్నారు. ఈ గూగుల్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్‌లు ఆర్డీఓలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓ, డీఏఓ, పీడీ హౌసింగ్, మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎంఏఓలు పాల్గొన్నారు.

# రైతులకు అలర్ట్..!

**- మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్**

**- నేటి నుంచి తొమ్మిది జిల్లాల్లో అమలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



రైతులు ఇకపై మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, మొదటి విడతగా నేటినుంచి జనగామ జిల్లాతో పాటు తొమ్మిది జిల్లాల్లో ఇది అమలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచేందుకు, ఎరువుల పంపిణీని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర వ్యవసాయశాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై రైతులు యూరియాను కేవలం మొబైల్ అప్లికేషన్ ద్వారానే బుక్ చేసుకోవాలని స్పష్టం చేసిందన్నారు. మాన్యువల్ లేదా ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు ఇకపై అనుమతి ఉండదన్నారు.

**- తొలివిడతలో ఎంపిక చేసిన జిల్లాలు...:** మొదటి విడతకింద రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఈ యాప్ సేవలను ప్రారంభించారని, వాటిలో జనగామ, ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబ్‌నగర్, వికారాబాద్, కరీంనగర్ జిల్లాలు ఉన్నాయన్నారు.

**- మొబైల్‌యాప్ ద్వారా పంపిణీ ముఖ్య ఉద్దేశం...:** యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టడం, దుర్వినియోగాన్ని నివారించడం, అర్హులైన ప్రతీరైతుకు సకాలంలో ఎరువులు అందేలా చూడటమే ఈ డిజిటల్ విధానం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈ అడుగు వేసినట్లు అధికారులు తెలిపారు. సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 8977745512 ను సంప్రదించాలని, యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా లేదా ఫిర్యాదులు ఉన్నా సంప్రదించవచ్చునన్నారు. రైతులందరూ ఈ మార్పును గమనించి, ప్రభుత్వం అందించిన మొబైల్ యాప్ ద్వారానే తమ యూరియా అవసరాలను తీర్చుకోవాలని సూచించారు.

# విపత్తుల నియంత్రణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా అదనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరదలు, పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు ప్రణాళిక ఎంతో అవసరం అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించి అందుకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే సమీక్షించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీఓ తిరుపతిరావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి, ఆర్‌అండ్‌బి ఈఈ భీమ్లానాయక్, సిపిఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నివారణ

**ఒక కోటి 95 లక్షల నిధులతో కరకట్ట నిర్మాణ పనులు**

**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డమే ప్రభుత్వ లక్ష్యం**

**మంత్రి సీతక్క**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 19:**



మండలంలోని భూటారం గ్రామ సమీపంలోని జంపన్న వాగు కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని పంచాయతీరాజ్ !! గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. భూటారం గ్రామంలో శుక్రవారం మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మీటర్ల పొడవు తో 195.00 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జంపన్న వాగు కరకట్ట నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అన్నారు భూటారం గ్రామానికి సమీప జంపన్న వాగు నుంచి తరచూ వరద ముంపు ఉండేదని గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 1 కోటి 95 లక్షల రూపాయల నిధులతో 500 మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కరకట్ట నిర్మాణంతో గ్రామానికి వరద ముంపు నుంచి విముక్తి కలుగుతుందని, నాణ్యత ప్రమాణాలను అత్యంత పటిష్ఠంగా కరకట్ట నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూటారం ప్రజల వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అనేక విధాలుగా ఆలోచించడం జరిగిందని ప్రజలకు మేలు జరిగే విధంగా గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాల్సి వస్తుందా లేక ప్రత్యామ్నాయంగా ఇతర ఆలోచనలు చేసినపుడు గ్రామ సమీప జంపన్న వాగు వరద ఉధృతికి తగ్గట్టుగా కరకట్ట నిర్మాణం చేయాలని దానికోసం గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు 500మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంజినీరింగ్ శాఖ ఎస్సీ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాడు కృష్ణ చైతన్య ఇచ్చిన సహకారానికి వరించిన గెలుపు

**-కోవిడ్ కష్టకాలంలో ఆపద్బాంధవుడు**

**-పేద ప్రజలకు అండగా నిలిచిన కంది**

**-భర్త ప్రోత్సహంతో రాజకీయాల్లోకి**

**-సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని వదిలి సర్పంచ్‌గా**

**చెన్నారావుపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివి విదేశాల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తూ పట్టణాల్లో స్థిరపడే నేటి రోజుల్లో అందుకు భిన్నంగా ఆ యువకుడు తను తాత వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకొని సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ చేసిన సహకారంతో ఏకంగా స్థానిక ఎన్నికల్లో తన భార్య సర్పంచ్ గా గెలుపొంది ఆదర్శంగా నిలిచిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కంది కృష్ణ చైతన్య రెడ్డి తన తాత 30 సంవత్సరాలకు పైగా గ్రామ సర్పంచ్‌గా వ్యవహరించి దివంగత కంది వీరారెడ్డి, నర్సంపేట జనత సూపర్ మార్కెట్ చైర్మన్‌గా పని చేసిన తండ్రి వెంకటరెడ్డి నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వచ్చారు.

**-కోవిడ్ కష్టకాలంలో అండగా నిలిచి... :** కోవిడ్ మహమ్మారి తాండవిస్తున్న వేళ కృష్ణ చైతన్య ముందుకు వచ్చి ఎంతోమందికి అండగా నిలిచారు. ఆటో డ్రైవర్, హమాలీ, కార్మికులకు, పేదలకు చేయూతనందించారు. ఇవే కాకుండా ఎలాంటి వర్గ విభేదాలు పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్న నిరుపేద లకు బియ్యంతో పాటు నగదు అందించి అండగా నిలిచి మనోధైర్యం కల్పించేవారు. నాటి నుండి మొదలైన సహకారం నేటికి కొనసాగిస్తున్నారు. అంతేకాక తన సొంత డబ్బులతోనే ఈరియా తండాలో, కొనవాడలో, చంద్రుతండాలో ఒక్కో ఇంటిని నిర్మించాడు.

**-భర్త ప్రోత్సహంతో రాజకీయాల్లోకి.... :** చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ స్థానం జనరల్ మహిళ కు రిజర్వు కావడంతో కృష్ణ చైతన్య తన భార్య కంది శ్వేతను రాజకీయాల్లోకి తీసుకువచ్చాడు. భర్త సహకారం, ప్రోత్సాహంతో కంది శ్వేత బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా స్థానిక ఎన్నికల్లో నిలిచారు. ప్రచారం నాటినుండి నేటి వరకు ప్రజలు నీరాజనం పలకగా అదే ఉత్సాహంతో ఎన్నికల్లో 420 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ గెలుపుతో ఆమె తాను చేసే సాఫ్ట్వేర్ ఉద్యోగానికి వదులుకొని సర్పంచ్‌కు అంకితమయ్యారు.

**-గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం...:** కాగా తొలిసారిగా ఎన్నికల బరిలో నిలిచి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఎంతో ఆనందంగా ఉందని నూతన సర్పంచ్ కంది శ్వేత, ఆమె భర్త బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కృష్ణ చైతన్య రెడ్డిలు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఎన్నికల్లో అండగా నిలిచారన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు.